కేంద్రీయ విద్యాలయాల్లో అడ్మిషన్ల జాతర!




# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శుక్రవారం, 20 మార్చి-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## డాడీ, మోదీ, చిన్న
# మోదీపైనే నా పోరాటం



- తెలంగాణ వార్షిక బడ్జెట్‌పై కవిత కీలక వ్యాఖ్యలు
- తన కొత్త పార్టీ అజెండాపై కసరత్తు
- సర్వోదయ తెలంగాణ దిశగా ముందుకు వెళ్తాం
- శుభ ముహూర్తం చూసుకుని కొత్త పార్టీ ప్రకటిస్తానని స్పష్టం
- యువత, మహిళలు, ఉద్యమంలో పనిచేసిన వారికి అవకాశం

**హైదరాబాద్, మార్చి 19:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మార్చి 20న అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న తెలంగాణ వార్షిక బడ్జెట్ (2026-27)పై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. డాడీ, మోదీ, చిన్న మోదీపైనే తన పోరాటమని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త పార్టీ అజెండాపై కసరత్తు జరుగుతోందని పేర్కొన్నారు. శుభ ముహూర్తం చూసుకుని కొత్త పార్టీ ప్రకటిస్తానని స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ ధ్యేయంతో సర్వోదయ తెలంగాణ దిశగా ముందుకు వెళ్తామని కవిత తెలిపారు. మహాత్మా గాంధీ సర్వోదయ సిద్ధాంతాన్ని స్టడీ చేస్తున్నట్లు కవిత స్పష్టం చేశారు. పార్టీ ప్రారంభించినప్పుడే అజెండా, లక్ష్యాలు ప్రకటిస్తామని వివరించారు. తన కొత్త పార్టీ అజెండాపై కసరత్తు జరుగుతోందని అన్నారు. కొత్త రాజకీయాలు చేస్తామని.. సంకీర్ణ, రెయిన్‌బో రాజకీయాలు అవసరమని కవిత తెలిపారు. భావసారూప్యత కలిగిన వారు, కలిసి వచ్చేవారితో కలిసి పోరాటం చేస్తామని కవిత తెలిపారు. బీఆర్ఎస్‌తో నా అంశాన్ని రేవంత్‌రెడ్డి రాజకీయంగా వాడుకుంటున్నారని స్పష్టం చేశారు. పార్టీ ప్రకటనకు ముందే జాతీయ నేతలను కలిసే అంశాన్ని ఆలోచిస్తున్నానని కవిత పేర్కొన్నారు. పార్టీ కార్యాలయం కోసం అనువైన స్థలాన్ని అన్వేషిస్తున్నట్లు వివరించారు. అన్ని జిల్లాల్లో మిగతా 3లో..

# ట్రంప్ చెప్పినా వినని పావెల్!



- వడ్డీ రేట్ల యథాతథం!
- ట్రంప్ ఒత్తిడి.. పావెల్ పట్టుదల!
- ముందున్నవి గడ్డు కాలమేనా?
- ప్రస్తుతం మూడు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటున్న అమెరికా ఆర్థిక వ్యవస్థ

**న్యూఢిల్లీ-మార్చి 19 :** ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దిక్సూచిగా నిలిచే అమెరికా ఫెడరల్ రిజర్వ్, కీలక వడ్డీ రేట్ల విషయంలో మరోసారి 'వెయిట్ అండ్ వాచ్' ధోరణినే అవలంబించింది. జెరోమ్ పావెల్ నేతృత్వంలోని ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ (ఖీూవీజ) బుధవారం జరిగిన సమావేశంలో వడ్డీ రేట్లను 3.50% నుండి 3.75% మధ్య స్థిరంగా ఉంచుతూ నిర్ణయం తీసుకుంది. ఒకవైపు ద్రవ్యోల్బణం పీడిస్తుండటం, మరోవైపు మధ్యప్రాచ్యంలో ముదురుతున్న యుద్ధ మేఘాల నేపథ్యంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు కమిటీ వెల్లడించింది. అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఈసారి ఫెడ్ నిర్ణయంపై బలమైన ముద్ర వేశాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఏకంగా 50% మేర పెరగడం ద్రవ్యోల్బణాన్ని మిగతా 3లో..



## రైతు భరోసా నిధుల జమకు ప్రభుత్వం
# ముహూర్తం ఖరారు

- నిధుల విడుదల వేళ మరో ట్విస్ట్-కీలక మార్పులు..!!
- రైతులందరీ అకౌంట్లో డబ్బులు పడేలా కొత్త నిర్ణయం అమలు
- తొలి ఎకరానికి రూ.6 వేలు తొలి విడతలో జమ చేసేలా మార్గదర్శకాలు సిద్ధం
- మొదటి విడతలో 70 లక్షల మంది రైతులకు నిధులు జమ చేయనున్నట్లు సమాచారం

**హైదరాబాద్, మార్చి 19:** ఎట్టకేలకు రైతుల నిరీక్షణ ఫలించింది. రైతు భరోసా నిధుల జమకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఇదే సమయంలో నిధుల విడుదలలో కీలక మార్పులు చేసింది. ఈ సారి నిధుల విషయంలో అర్హతల ఆధారంగా జమ అవుతాయని స్పష్టం చేస్తు న్నారు. అదే విధంగా ఈ సారి తొలి విడతలోనే రైతులందరీ అకౌంట్లో డబ్బులు పడేలా కొత్త నిర్ణయం అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. తెలంగాణలో రైతులకు రైతు భరోసా నిధుల విడుదలకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ సారి రైతు భరోసా నిధుల విడుదలలో కీలక మార్పులు చేసారు. తొలి విడతలోనే లబ్దిదారులందరికీ డబ్బులు అందనున్నాయి. ఇప్పటివరకు ఎకరం భూమి ఉన్న రైతుల నుంచి మొదలు పెట్టి విడతల వారీగా ఎక్కువ పోలం ఉన్న రైతులందరికీ నిధులు జమ చేసేవారు. దీని వల్ల ఏడెనిమిది విడతల్లో డబ్బులు జమ చేయడం వల్ల ఎక్కువ భూమి ఉన్న రైతులకు పెట్టుబడి సాయం అందటానికి చాలా ఆలస్యమవుతోంది. అయితే ఈ సారి ఈ విధానానికి రేవంత్ సర్కార్ స్వస్తి పలికింది. ఇక నుంచి పెట్టుబడి సాయం విడుదల చేయడంలో కొత్త విధానాన్ని పాటించాలని నిర్ణ యించింది. ఈ సారి తొలి విడతలోనే రైతులందరీ అకౌంట్లో డబ్బులు పడేలా కొత్త నిర్ణయం అమలు చేయనున్నారు. తొలి విడతలో ఎకరం భూమికి రైతు భరోసా అకౌంట్లలో జమ చేయనుంది. అంటే ఎంత భూమి కలిగి ఉన్నవారికైనా.. తొలి ఎకరానికి రూ.6 వేలు తొలి విడతలో జమ మిగతా 3లో..

# ఎల్పీజీ కొరత తీవ్రం

- కేంద్రం ప్రకటన-
- వినియోగదారులకు కీలక సూచనలు..!
- నానాటికి తీవ్రమవుతున్న ఎల్పీజీ గ్యాస్ కొరత
- అంతరాయాలు ఏర్పడటంతో భారత్‌పై తీవ్ర ప్రభావం
- పెట్రోలియం శాఖ కార్యదర్శి సుజాతా శర్మ



**న్యూఢిల్లీ-మార్చి 19 :** ఇరాన్ వార్ ప్రభావంతో దేశంలో ఎల్పీజీ కొరత నానాటికీ తీవ్రమవుతోంది. పశ్చిమాసియా నుంచి రావాల్సిన చమురు, ఎల్పీజీ నౌకలు సకాలంలో రాకపోవడం, రవా ణా ఆటంకాలు, పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో కేంద్రం ప్రత్యామ్నాయా లపై దృష్టి సారించాల్సిన పరిస్థితి వచ్చేసింది. భారతదేశం యొక్క దాదాపు 90 శాతం ఎల్పీజీ దిగుమతులు గతంలో హార్ముజ్ జలసంధి ద్వారా జరిగేవి, అక్కడ అంతరాయాలు ఏర్పడటంతో భారత్ పై తీవ్ర ప్రభావం పడుతోంది. దీనిని ఎదుర్కోవడానికి, భారతదేశం ఇప్పుడు అమెరికా నుండి కొంత ఎల్పీజీని దిగుమతి చేసుకుంటుండగా, ఆస్ట్రేలియా , రష్యా వంటి దేశాల నుండి ఎల్ఎన్జీ సరఫరాల కోసం ప్రయత్నిస్తోంది. ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, ఎల్పీజీ పరిస్థితి ఇంకా ఒత్తిడిలోనే ఉందని, ఆన్‌లైన్ బుకింగ్‌లో మెరుగుదల మిగతా 3లో..

## తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది వేడుకలు..



# చమురు క్షేత్రాలకు పాకిన ఇరాన్ వార్..!

- ఆకాశానికి పెట్రో ధరలు..!
- చమురు క్షేత్రాలపై దాడులు
- తప్పవని తీవ్ర హెచ్చరికలు



**ఇరాన్-మార్చి 19 :** ఇరాన్ వార్ సైనిక లక్ష్యాల నుంచి చమురు క్షేత్రానికి మళ్లుతోంది. రాజకీయ లక్ష్యాల్ని నిర్మూలించడంతో మొదలుపెట్టిన ఈ వార్‌ను అమెరికా-ఇజ్రాయెల్ ఇప్పుడు ఆర్థిక లక్ష్యాలవైపుకు మళ్లిస్తున్నాయి. దీనికి కారణం ఇరాన్ ఆర్థికంగా బలంగా ఉన్నంత కాలం ఈ యుద్ధాన్ని తాము ముగించలేమని ఈ రెండు దేశాలు ఓ నిర్ణయానికి వచ్చేయడమే. దీంతో తాజాగా ఇజ్రాయెల్ .. ఇరాన్ లోని కీలకమైన సౌత్ పార్స్ చమురు క్షేత్రంపై దాడులకు దిగింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ .. ఖతార్ లోని రాస్ లఫాన్ ఆయిల్ హబ్ పై దాడులు చేసింది. ఇరాన్‌లోని సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ పొరుగుదేశాల్లో చమురు క్షేత్రాలపై దాడులు తప్పవని తీవ్ర హెచ్చరికలు చేసింది. అన్నట్లుగానే ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు క్షిపణులతో దాడులకు దిగింది. ఇందులో ఒక క్షిపణి రాస్ లఫాన్ ఆయిల్ హబ్ పై పడింది. ఫలితంగా ఖతార్‌లోని కీలక చమురు కేంద్రాలలో అగ్ని ప్రమాదాలు, సౌదీ అరేబియాలో అంతరాయాలు ఏర్పడ్డాయి. మరో నాలుగు క్షిపణుల్ని ఖతార్ విజయవంతంగా అడ్డుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్జీ ఉత్పత్తి కేంద్రం ఉన్న ఖతార్ లోని మిగతా 3లో..

## పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు చొరవ చూపండి.. 3లో..

ప్రపంచ నేతలకు మోడీ విజ్ఞప్తి..!



# భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..



- సెన్సెక్స్ 2,497 పాయింట్లు పతనం..
- రూ.14 లక్షల కోట్ల సంపద ఆవిరి

## డబుల్ బెడ్ రూం ఇళ్లపై ప్రభుత్వం
# కీలక ప్రకటన

- వీరికే, పంపిణీ ముహూర్తం ఫిక్స్...!!
- కొన్ని నిర్మాణాలు పూర్తైనా లబ్దిదారులకు అందని వైనం



- మరికొన్ని అసంపూర్తి దశలోనే ఉన్నట్లు సమాచారం
- డబుల్ బెడ్ రూం ఇళ్ల పైన ప్రభుత్వం తాజాగా అధికారులకు స్పష్టత
- ఇళ్ల నిర్మాణంతో పాటు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని నిర్ణయం మిగతా 3లో..

## రాష్ట్రంలో మరో రెండు రోజులు
# భారీ వర్షాలు..

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ



**హైదరాబాద్-మార్చి 19 :** తెలంగాణ రాష్ట్రంలో పలుచోట్ల మంగళ, బుధవారాల్లో కురిసిన అకాలవర్షంతో అతాలకుతలమైన రైతులకు వాతావరణ శాఖ మరో పిడుగులాంటి వార్త చెప్పింది. తెలంగాణలో మరో రెండు, మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులఝున్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అకాల వర్షాలు పంటలకు నష్టం కలిగించే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాగా, అకాలవర్షంతో రైతులు అతలాకుతలం అయ్యారు. పలుచోట్ల వివిధ రకాల పంటలకు తీరని నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బుధవారం మిగతా 3లో..

## కవిత కొత్త పార్టీ ఏర్పాటు వేళ
# కీలక పరిణామాలు

- కొత్త పార్టీని భారీ బహిరంగ సభ ద్వారా ప్రకటించేందుకు కవిత ముహూర్తం ఖరారు
- 2న పార్టీ పేరు, జెండా, అజెండాను ఆమె లాంఛనంగా ప్రకటించనున్నట్లు సమాచారం
- ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం మిగతా 3లో..






# సౌదీ, ఖతార్‌ల కీలక చమురు క్షేత్రాలపై ఇరాన్ దాడులు..

### ఇండియాపై భారీ ప్రభావం



న్యూఢిల్లీ-మార్చి 19 : గల్ఫ్ దేశాల చమురు నిల్వ కేంద్రాల్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ వైమానిక దాడులకు పాల్పడుతోంది. ఇప్పటికే యూఏఈ, ఖతార్‌లోని చమురు నిల్వ కేంద్రాలపై దాడులు చేసిన ఇరాన్ తాజాగా సౌదీ అరేబియాలోని ప్రధాన పట్టణం యన్బులోని రెడ్ సీ పోర్టు వద్ద గల సౌదీ అరాంకో సంస్థకు చెందిన చమురు రిఫైనరీలపై దాడి చేసింది. అయితే, ఈ దాడిలో భారీ నష్టమేమీ కలగలేదని అరాంకో సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్.. గల్ఫ్ దేశాలపై దాడికి దిగుతోంది.ముఖ్యంగా అక్కడి చమురు నిల్వ కేంద్రాలు, రిఫైనరీలు లక్ష్యంగా చేసుకుని మిస్సైల్ దాడులకు పాల్పడుతోంది. ఖతార్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ రిఫైనరీ గ్యాస్) రిఫైనరీ ప్లాంట్ అయిన రస్ లఫ్ఫాన్‌పై దాడి చేసింది. దీంతో ఇక్కడ ఉత్పత్తి నిలిచిపోయింది. ఇప్పటికే హోర్ముజ్ జలసంధి మూసు కుపోయి చమురు రవాణా స్తంభించిన నేపథ్యంలో ఇప్పుడు గల్ఫ్‌లోని చమురు కేంద్రాలపై దాడులు జరగడం ప్రపంచాన్ని మరింత కలవరపెడుతోంది. ముఖ్యంగా గ్యాస్ ఉత్పత్తి తగ్గిపోతే అనేక దేశాలు ఇంకా సంక్షోభాన్ని ఎదుర్కొంటాయి. ఇప్పటికే సరైన చమురు సరఫరా లేకపోవడంతో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 110 డాలర్లకు చేరింది. ఇప్పుడు గల్ఫ్ కేంద్రాలపై దాడులు, అక్కడ చమురు ఉత్పత్తి నిలిచిపోతే ఆయిల్ సరఫరాకు ఇంకా ఇబ్బంది కలుగుతుంది.ఇండియాపైన కూడా ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మనం 50 శాతం చమురును అంతర్జాతీయ మార్కెట్ల నుంచే కొనుగోలు చేస్తున్నాం. ఖతార్ నుంచి 20 శాతం ఎల్ఎన్‌జీని కొనుగోలు చేస్తున్నాం. అలాంటిది అక్కడి నుంచి ఉత్పత్తి, రవాణా తగ్గిపోతే ఇండియాపై తీవ్ర ప్రభావం పడుతుంది. ముఖ్యంగా పారిశ్రామిక రంగానికి, విద్యుత్ ఉత్పత్తికి ఎదురుదెబ్బ తగులుతుంది. ప్రస్తుతం ఇండియా ప్రతిరోజూ 189 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూమిక్ మీటర్స్ (ఎంఎంఎస్‌సీఎండీ) పర్ డే వినియోగిస్తోంది. ఇందులో 97.5 ఎంఎంఎస్‌సీఎండీ మాత్రమే ఇండియాలో ఉత్పత్తి అవుతోంది.

# ఒకేచోట కుప్పగా కొండచిలువల గుంపు..

### భయాందోళనకు గురైన జనం

హైదరాబాద్-మార్చి 19 : ఒకేచోట కుప్పగా ఉన్న కొండచిలువల గుంపు స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. ఏకంగా ఐదారు భారీ కొండచిలువల గుంపు కదలకుండా పడుకుని కనిపించడం కలకలం రేపింది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం కాంగ్రా జిల్లా లోని గఫ్లియాన్ ప్రాంతంలోగల ప్రసిద్ధ కాళోతారే వాలీ మాత ఆలయం వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. మొదట ఆ పాములను చూసి నేల మీద పరుచుకున్న చెట్టు వేర్లుగా భావించారు. అవి కొండచిలువలు అని ఎవరూ అనుమానించలేదు.అయితే కొందరు అనుమానంతో ఆ గుంపుపైకి రాయి విసరడంతో అసలు విషయం బయటపడింది. ఆ కొండచిలువల గుంపు ఒక్కసారిగా కదిలింది. దాంతో అక్కడున్న వారంతా షాకయ్యారు. అవి భారీ కొండచిలువలు అని గ్రహించి భయంతో పరుగులు తీశారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. సుమారు 5 నుంచి 6 భారీ కొండచిలువలు ఆ గుంపులో ఉన్నాయి. జనం గమనించిన కొద్దిసేపటికే అవి వేగంగా చెల్లాచెదురై సమీపంలోని పొదల్లోకి జారుకున్నాయి.ఈ భయానక దృశ్యాన్ని అక్కడున్న వారు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో క్షణాల్లో వైరల్‌గా మారింది. ఇంత పెద్ద సంఖ్యలో కొండచిలువలు ఒకేచోట గుంపుగా కనిపించడం చాలా అరుదని వన్యప్రాణి నిపుణులు చెబుతున్నారు. ఈ ఘటనతో ఆలయానికి సమీపంలో, అటవీ ప్రాంతాలకు దగ్గరగా నివసించే ప్రజల్‌ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.టనా ప్రాంతానికి చేరుకున్న అధికారులు కొండచిలులువలు మనుషుల జోలికి రావని, తమంతట తాముగా దాడి చేయవని చెప్పారు. అయితే వాటిని రెచ్చగొట్టినా, ఇబ్బంది పెట్టినా లేదా వాటికి అపాయం ఉందని భావించినా అవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కేంద్రీయ విద్యాలయాల్లో అడ్మిషన్ల జాతర!

హైదరాబాద్-మార్చి 19 : తమ పిల్లలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనుకునే తల్లిదండ్రులకు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ తీపి కబురు అందించింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతి (జఠ్రీఖంం 1) మరియు బాలవాటిక తరగతుల్లో ప్రవేశాలకు అధికారిక నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ప్రక్రియలో భాగంగా మార్చి 20, 2026 ఉదయం 10 గంటల నుండి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల విండో తెరుచుకోనుంది. ఏప్రిల్ 2వ తేదీ రాత్రి 10 గంటల వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఇచ్చారు. తల్లిదండ్రులు అధికారిక పోర్టల్ ద్వారా మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశం పొందాలంటే వయోపరిమితి నిబంధన అత్యంత కీలకం. ఒకటో తరగతిలో చేరాలనుకునే పిల్లలకు 2026 మార్చి 31 నాటికి 6ఏళ్లు నిండి ఉండాలి (గరి ష్టంగా 8 ఏళ్ల లోపు). బాలవాటిక-1కి 3 నుంచి 4 ఏళ్లు, బాలవాటిక-2కి 4 నుండి 5 ఏళ్లు, బాలవాటిక-3కి 5 నుండి 6 ఏళ్ల వయస్సు ఉండాలి. ఈ నిబంధనల ప్రకారం వయస్సు సరిపోతేనే ఆన్‌లైన్ సిస్టమ్ దరఖాస్తును స్వీకరిస్తుంది. ఒకటో తర గతి, బాలవాటిక-1, 3 తరగతులకు మాత్రమే ఆన్‌లైన్ పద్ధతిలో అడ్మిషన్లు జరుగుతాయి. ఒకవేళ రెండో తరగతి నుండి ఆపై తరగతుల్లో (11వ తరగతి మినహా) చేరాలనుకుంటే, ఏప్రిల్ 2 నుండి 8వ తేదీ వరకు సంబంధిత పాఠశాలల్లో ఖాళీలను బట్టి ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియను పరిశీలిస్తే, తల్లిదండ్రులు ముందుగా ఖుూ అధికారిక వెబ్‌సైట్ https://kvsangathan.nic.in/ లో రిజిస్టర్ అవ్వాలి. లాగిన్ అయిన తర్వాత పిల్లల వ్యక్తిగత వివరాలు, తల్లిదండ్రుల సమాచారం మరియు నివాస ధృవీకరణ వివరాలను నమోదు చేయాలి. దరఖాస్తులో గరిష్టంగా మూడు కేంద్రీయ విద్యాలయాలను ప్రాధాన్యత క్రమంలో ఎంచుకునే వెసులుబాటు ఉంది.

# డబుల్ బెడ్ రూం ఇళ్లపై ప్రభుత్వం కీలక ప్రకటన

- ఇళ్ల నిర్మాణంతో పాటు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని నిర్ణయం



హైదరాబాద్-మార్చి 19 : డబుల్ బెడ్ రూం ఇళ్లపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇప్పటికే పెద్ద సంఖ్యలో లబ్ది దారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం వేచి చూస్తున్నారు. ఇప్పటికే అర్హులైన పేదలకు డబుల్ ఇల్ల రూం ఇళ్ల పంపిణీ పై ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చింది. కొన్ని నిర్మాణాలు పూర్తైనా లబ్దిదారులకు ఇప్పటికీ అందించలేదు. మరికొన్ని అసం పూర్తి దశలోనే ఉన్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాన్ని తిరిగి ప్రారం భించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డబుల్ బెడ్ రూం ఇళ్ల పైన ప్రభుత్వం తాజాగా అధికారులకు స్పష్టత ఇచ్చింది. ఇళ్ల నిర్మాణం పూర్తి చేయటంతో పాటుగా పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. కాగా, త్వరలో 18,579 డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులను పూర్తి చేసి పేదలకు కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వీటిని పట్టణాల్లోని పేదలకు అందించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. పట్టణాల్లోని పేదలు డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. పట్టణాల్లోని పేదలకు వారు ఉండే సమీప ప్రాంతాల్లోనే ఇళ్లు నిర్మించి ఇస్తామని వెల్లడించారు. అర్హులకు ఇళ్లు రాకపోతే తమ వివరాలు అందించాలని, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుం టుందని తెలిపారు. శాసనమండలిలో పలువురు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు పొంగులేటి సమాధాన మిచ్చారు. త్వరలోనే డబుల్ బెడ్ రూం ఇళ్లు పూర్తి చేసి పేదలకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తాజా నిర్ణయం.. మార్గనిర్దేశం కాగా, ఇదే సమయంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాపై పొంగులేటి క్లారిటీ ఇచ్చారు. ఏప్రిల్ లేదా మే నెలల్లో రెండో విడత ఇళ్ల కేటాయింపులు ఉంటాయని తెలిపారు. ఇళ్ల మంజూరు ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతోం దన్నారు. గతంలో మంజూరైన ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సమస్యలు ఎదురైతే వచ్చే ఏడాది పథకంలో నిధులు కేటాయిస్తామన్నారు. తొలి విడతలో జారీ అయిన ఇళ్లల్లో జులై నాటికి 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను వేగంతం చేసే ప్రక్రియ చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఇదే సమయంలో హైదరాబాద్ లోనూ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పైన ప్రభుత్వం కార్యాచరణ ఖరారు చేసింది. త్వరలోనే పంపిణీ చేయాలని డిసైడ్ అయింది. ఈ మేరకు అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటంతో... ఎంతో కాలంగా వేచి చూస్తున్న లబ్దిదారులకు ఇళ్లు అందనున్నాయి.

# ఇంటర్ ఫలితాల ముహూర్తం ఖరారు

- వేసవి సెలవుల పై తాజా ఉత్తర్వులు..!!
- పండుగల సెలవులు... తరగతుల నిర్వహణ పైన పూర్తి వివరాలను వెల్లడి
- ఏప్రిల్ 10వ తేదీ లోగా ఇంటర్ ఫలితాలు విడుదల చేసేందుకు కసరత్తు



హైదరాబాద్-మార్చి19 : విద్యార్థులకు పరీక్షలు పూర్తవుతున్నాయి. దీంతో.. విద్యార్థులకు తదుపరి తరగతుల నిర్వహణ .. వేసవి సెలవుల పై అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యారు. ఫలితాల తేదీల పైన స్పష్టత వస్తోంది. ఇక.. 2026-27 అకడమిక్ క్యాలెండర్ విడుదల చేసారు. దీని ద్వారా పరీక్షలు.. పండుగల సెలవులు... తరగతుల నిర్వహణ పైన పూర్తి వివరాలను వెల్లడించారు. దీంతో.. ముందస్తుగానే విద్యార్థులు-పేరెంట్స్ ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్దం చేసుకునే వెసులుబాటు కలగనుంది. ఏపీలో ఇంటర్మీడియట్ 2026-27 విద్యా సంవత్సరానికి సంబం ధించిన అకడమిక్ కేలండర్ విడుదలైంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఏప్రిల్ ఒకటి నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి పి రంజిత్ బాషా బుధవారం విడుదల చేసిన అకడమిక్ కేలండర్‌లో పొందుపరిచారు. ఏప్రిల్ 24 నుంచి మే 31వ తేదీ వరకు వేసవి సెలవులు ఉంటాయని తెలిపారు. మరలా జూన్ ఒకటో తేదీ నుంచి తరగతులు పున:ప్రారంభమవుతాయని వెల్లడించారు. అక్టోబరు 10 నుంచి 20వ తేదీ వరకు దసరా, 2027 జనవరి 9 నుంచి 17వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని వివరించారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరిలో, పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి, మార్చిలో ఉంటాయని తెలిపారు. మొత్తం 232 పనిదినాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. కాగా.. ఏప్రిల్ 10వ తేదీ లోగా ఇంటర్ ఫలితాలు విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. 2026-27 అకడమిక్ క్యాలెండర్.. ఇంటర్ బోర్డు తాజా ఆదేశాలు ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిశాయి. ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10.57 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ నెల 21 నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఏప్రిల్ రెండో వారంలో ఫలితా లను విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నామని వెల్లడించారు. మూల్యాంకనం పారదర్శకంగా, తప్పులు లేకుండా చేసేందుకు సూచనలు, పెనాల్టీలు జారీ చేశామన్నారు. కాగా.. అడ్మిషన్ల కోసం హోర్డింగులు, కరపత్రాలు, గోడలపై రాతలు, మీడియా ద్వారా ప్రచారం లాంటివి చేయకూడదని ఇంటర్ విద్యామండలి ప్రైవేటు జూనియర్ కాలేజీ యాజమాన్యాలకు స్పష్టం చేసింది. మీ పిల్లలను కచ్చితంగా ఉత్తీర్ణుల్ని చేస్తామనే హామీలు ఇవ్వకూడదని ఆదేశించింది. ఇలాంటివి నిబంధనలకు విరుద్ధమని పేర్కొంది. దీని ద్వారా ఇంటర్ ఫలితాలను వీలైనంత త్వరగా విడుదల చేయటం ద్వారా విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

# చైనాకు బిగ్ షాక్..

- భారత్‌కు రష్యా క్రూడాయిల్ షిప్పులు యూ టర్న్!!




న్యూఢిల్లీ-మార్చి 19 ప్రపంచ ఇంధన, షిప్పింగ్ మార్కెట్‌లో గణనీ యమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. Russia-Ukraine యుద్ధం, పాశ్చాత్య దేశాల ఆంక్షలు కొనసాగుతున్నప్పటికీ.. రష్యా ముడి చమురుకు ఆసియా దేశాల్లో డిమాండ్ తగ్గడం లేదు. ముఖ్యంగా ×అఎఖు తన దిగుమతులను భారీగా పెంచడం వల్ల ఈ సమీకరణంలో కీలక మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు రష్యా చమురు దిగుమతుల్లో ఆధిపత్యం చెలాయించిన జప్త్రఅఖుకు ఇప్పుడు భారత్ గట్టి పోటీగా నిలుస్తోంది.బ్లూమ్‌బెర్గ్ నివేదికల ప్రకారం, రష్యా నుంచి చైనాకు వెళ్లాల్సిన భారీ ఆయిల్ ట్యాంకర్లు మార్గమధ్యంలోనే తమ దిశ మార్చుకుని భారత్ వైపు మళ్లాయి. దక్షిణ చైనా సముద్రంలో యు-టర్న్ తీసుకుని భారత పోర్టులకు చేరుకోవడం ప్రపంచ షిప్పింగ్ రంగంలో చర్చనీయాంశమైంది.షిప్ ట్రాకింగ్ డేటా ప్రకారం బాల్టిక్ సముద్రం నుంచి చైనాలోని రిజావో పోర్టుకు వెళ్లాల్సిన ఓ నౌక మార్గం మార్చుకుని కర్ణాటకలోని మంగళూరు పోర్టుకు చేరనుంది. ఇదే విధంగా మరికొన్ని ట్యాంకర్లు కూడా తమ గమ్యాన్ని మార్చుకున్నాయి.అమెరికా తాత్కాలిక అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను వేగంగా పెంచింది. కేవలం ఒకే వారంలో సుమారు 30 మిలియన్ బారెళ్ల ముడిచమురు కొనుగోలు చేయడం భారత చరిత్రలోనే అత్యంత పెద్ద డీల్‌గా నిలిచింది. ఎశీఖీవఋఖు క్ూ గణాంకాల ప్రకారం.. కనీసం ఏడు భారీ ట్యాంకర్లు చైనాకు బదులు భారత్‌కు తమ సరఫరాను మళ్లించాయి. ఇది అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ దిశ ఎలా మారుతుందో సూచిస్తోంది. 'హబవఓఋఖ్రబఓష్త్రబ చీ' వంటి భారీ ట్యాంకర్లు కూడా తమ మార్గాన్ని మార్చుకుని భారత పోర్టులకు చేరుతున్నాయి. గుజరాత్‌లోని సిక్కా పోర్టుకు చేరనున్న ఈ నౌకలో కజకిస్తాన్ నుంచి వచ్చిన ఞూజ దీశ్రీవఅఎ ముడిచమురు ఉండటం విశేషం. ఈ మార్పులు కేవలం ఒక్కో నౌకకు పరిమితం కాకుండా, సమగ్రంగా షిప్పింగ్ రూట్లలో మార్పులకు దారి తీస్తున్నాయి. మధ్యప్రాచ్య ఉద్రిక్తతల ప్రభావం.. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముఖ్యంగా Iran సంబంధిత భద్రతా ఆందోళనలు ప్రపంచ ఇంధన సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్, రష్యాను స్థిరమైన సరఫరా భాగస్వామిగా చూసుకుంటోంది. అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులు మారుతున్న వేళ, ఇంధన భద్రత కోసం భారత్ ముందస్తు చర్యలు తీసుకుంటోందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటివరకు రష్యా చమురు ప్రధానంగా చైనా మార్కెట్‌పై ఆధారపడగా, ఇప్పుడు భారత్ కీలక కొనుగోలుదారుగా ఎదుగుతోంది. ఇదే సమయంలో జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు కూడా రష్యా చమురు కొనుగోళ్లను పునఃప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నాయి. దీంతో ఆసియా మార్కెట్‌లో పోటీ పెరిగి, భవిష్యత్తులో ధరలు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారత్‌కు వ్యూహాత్మక లాభాలు.. భారత్ ఈ కొనుగోళ్ల ద్వారా తక్కువ ధరకు ముడి చమురు పొందడమే కాకుండా, దేశీయ ఇంధన నిల్వలను బలోపేతం చేసుకుంటోంది. అలాగే రిఫైనరీ రంగంలో కూడా భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. ఇది దీర్ఘకాలంలో ఇంధన దిగుమతులపై ఖర్చును తగ్గించడమే కాకుండా, దేశ ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడే అవకాశముంది. గ్లోబల్ పవర్‌గా భారత్.. చైనాకు వెళ్లాల్సిన ట్యాంకర్లు భారత్‌కు మళ్లడం ఒక సంకేతంగా భావిస్తున్నారు. ఇది ఆసియాలో భారత్ పెరుగుతున్న ప్రభావాన్ని, అంతర్జాతీయ వాణిజ్యంలో దాని పాత్రను స్పష్టంగా చూపిస్తోంది. పాశ్చాత్య దేశాల ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని భారత్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ఇది ఒక కీలక అడుగుగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు చొరవ చూపండి..

### ప్రపంచ నేతలకు మోడీ విజ్ఞప్తి..!



న్యూఢిల్లీ-మార్చి 19 : పశ్చిమాసియా యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ నేతలతో మాట్లాడారు. సౌదీ అరేబి యాలోని గ్యాస్ కేంద్రాలపై దాడులతో ప్రపంచ దేశాలకు గ్యాస్ కొరత ఏర్పడనున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తం కావాలని మోడీ కోరారు. పశ్చిమాసియాలో తక్షణమే శాంతి స్థాపనకు చొరవ చూపాలని ఆయన గురువారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మన్యుయేల్ మక్రాన్, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, ఒమన్ సుల్తాన్‌ను విజ్ఞప్తి చేశారు.ఇజ్రాయేల్, అమెరికా దాడులకు ప్రతిచర్యగా సౌదీ అరేబియాలోని గ్యాస్ రిఫైనరీ కేంద్రాలపై ఇరాన్ విరుచుకు పడుతోంది. ఫలితంగా ముడి చమురు ధర.. లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ ధరలు ఆకాశాన్నంటేలా ఉన్నాయి. యుద్ధం ఇలానే కొనసాగితే గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొవాల్సిన ముప్పు తప్పేలా లేదు. దాంతో.. తక్షణమే పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత స్థాపనకు కృషి చేయాలని భారత ప్రధాని ప్రపంచ నేతలను కోరారు. ఇదే అంశంపై గురువారం ఆయన ఫ్రాన్స్ అధ్యక్షుడు, మలేషియా ప్రధాని, ఒమన్ సుల్తాన్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు.

# ఈరోజు ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు..

### మా స్టయిల్లో గల్ఫ్ యుద్ధాన్ని ముగిస్తాం..!



న్యూఢిల్లీ-మార్చి 19 :పశ్చిమాసియా యుద్ధంలో మూడో వారం ఇరాన్‌పై దాడు లను మరింత తీవ్రం చేసేందుకు అమెరికా సిద్ధమవుతోంది. సౌదీ అరేబియాలోని అతిపెద్ద గ్యాస్ కేంద్రమైన అరామ్ కోర్‌పై ఇరాన్ దాడికి పాల్పడడంతో ఆగ్రహించిన అమెరికా తీవ్ర పరిణమాలు తప్పవని హెచ్చరిస్తోంది. ఇరాన్‌పై ఈ రోజు భారీ స్థాయిలో దాడులకు పాల్పడుతామని, గల్ఫ్ యుద్ధాన్ని తమదైన స్టయిల్లో ముగిస్తామని అమెరికా రక్షణ శాఖ సెక్రటరీ పీటె హేగ్‌సేథ్ (ావ్వనవస్త్రంవష్త్ర) హెచ్చరించారు.ఇజ్రాయేల్‌తో కలిసి ఇరాన్‌పై భీకర దాడులు చేస్తున్న అమెరికా గురువారం నుంచి వ్యూహం మార్చింది. ఇరాన్‌లోని గ్యాస్ కేంద్రాలపై గురి పెట్టింది. ప్రతిచర్యగా సౌదీ అరేబియాలని ప్రపంచంలోనే అతిపెద్దదైన గ్యాస్ కేంద్ర అరామ్ కోర్‌పై ఇరాన్ మెరుపు దాడులు చేసింది. ఇరాన్ చర్యతో కంగుతిన్న అమెరికా గురువారం భారీ స్థాయిలో ఆ దేశంపై దాడులు చేయాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని రక్షణ శాఖ సెక్రటరీ పీటె హేగ్‌సేథ్ ఒక ప్రకటనలో తెలిపారు. చనిపోయిన వారిని గౌరవిస్తాం, అనుకున్న పనిని పూర్తి చేస్తాం అని చెప్పిన ఆయన మేము ఈ యుద్ధాన్ని ముగిస్తాం. సైనికుల ప్రాణ త్యాగాలను గౌరవిస్తాం అని యుద్ధంలో అసువులు బాసిన వారి కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.ఇరాన్‌పై యుద్ధానికి దిగిన మొదటి రోజు నుంచి మా లక్ష్యాల్లో ఏ మార్పూ లేదు. లక్ష్యంగా చేసుకొని ప్రణాళికలు రచిస్తాం. ఇరాన్ కొత్తగా బాలిస్టిక్ క్షిపణులను తయారు చేసుకోలేదు. ఎందుకుంటే మేము వారి రక్షణ, క్షిపణి తయారీ కేంద్రాలను నాశనం చేశాం. అంతేకాదు ఇరాన్‌కు చెందిన 11సబ్‌మరైన్లను ముంచేశాం అని హేగ్‌సేథ్ వివరించారు. ఏయే లక్ష్యాలతో ఇరాన్‌లో యుద్ధం ప్రారంభించామో.. అవన్నీ సాధించి, మేము అనుకున్న మిషన్‌ను పూర్తి చేసేందుకు కంకణబద్ధులమై ఉన్నామని హేగ్‌సేథ్ వెల్లడించారు.

# భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..

### సెన్సెక్స్ 2,497 పాయింట్లు పతనం.. రూ.14 లక్షల కోట్ల సంపద ఆవిరి



ముంబాయి-మార్చి 19 : భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి దాదాపు రూ.14 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన గంటలోనే దాదాపు రూ.7.6 లక్షలు మార్కెట్ నష్టపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 2496.89 పాయింట్ల నష్టంతో 74,207.24 వద్ద ముగిసింది. ఒక దశలో సెన్సెక్స్ 2700 పాయింట్ల మేర కనిష్టాన్ని తాకింది.మరోవైపు నిఫ్టీ కూడా భారీ నష్టాల్ని చవిచూసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి నిఫ్టీ 775 పాయింట్లు నష్టపోయి 23,002 పాయింట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్, నిఫ్టీలు 3.26 శాతం నష్టాల్ని నమోదు చేశాయి. వరుసగా మూడు రోజులు లాభాలు చవిచూసిన మార్కెట్లు నాలుగో రోజైన గురువారం మాత్రం భారీ పతనాన్ని నమోదు చేశాయి. బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల విలువ రూ.438.63 లక్షల కోట్లు ఉండగా, గురువారం దాదాపు రూ.14 లక్షల కోట్లు నష్టపోయింది. మిడిల్ ఈస్ట్‌లో యుద్ధం, గల్ఫ్ దేశాల్లోని చమురు క్షేత్రాలపై ఇరాన్ దాడులు వంటి అంశాలు మార్కెట్‌కు ప్రతికూలంగా మారాయి. ఇదే సమయంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తాత్కాలిక ఛైర్మన్ అతాను చక్రవర్తి రాజీనామా చేయడంతో ఆ బ్యాంకు షేర్లు దాదాపు 9 శాతం పతనమయ్యాయి. ఇది కూడా మార్కెట్‌పై ప్రభావం చూపించింది. రోవైపు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. గురువారం బ్యారెల్ క్రూడాయిల్ ధర 114 డాలర్లకు చేరింది. యుద్ధానికి ముందు 90 డాలర్ల వద్ద ఉన్న చమురు ధర ఇప్పుడు గణనీయంగా పెరిగింది. అలాగే అమెరికన్ ఫెడరల్ బ్యాంక్ నిర్ణయం కూడా మార్కెట్‌ను ప్రభావితం చేసింది. ఉద్రిక్తతల వేళ కూడా ఫెడరల్ బ్యాంక్ వడ్డీ రేట్లను సవరించకపోవడం ప్రతికూలంగా మారింది. బుధవారం అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియడం కూడా భారత మార్కెట్లను శాసించింది.









# తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది వేడుకలు..

హైదరాబాద్-మార్చి 19 : తెలంగాణ భవన్‌లో శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 10 గంటలకు భవన్‌లో పూజా కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా ఈ పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు.పూజా కార్యక్రమం ముగిసిన వెంటనే పంచాంగ శ్రవణ కార్యక్రమం జరిగింది. పండితులు పంచాంగ పఠనం చేస్తుంటే కేటీఆర్‌తోపాటు ఇతర నాయకులు అందరూ విన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఉగాది వేడుకలకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.






## కవిత కొత్త పార్టీ ఏర్పాటు వేళ కీలక పరిణామాలు

- కొత్త పార్టీని భారీ బహిరంగ సభ ద్వారా ప్రకటించేందుకు కవిత ముహూర్తం ఖరారు
- 2న పార్టీ పేరు, జెండా, అజెండాను ఆమె లాంఛనంగా ప్రకటించనున్నట్లు సమాచారం
- ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం
- జాగృతి బృందంతో కలిసి పార్టీ నిర్మాణ కసరత్తును ముమ్మరం



హైదరాబాద్-మార్చి 19 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ఏర్పాటు వేళ కీలక పరిణా మాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే పార్టీ పేరు ఖరారు చేసిన కవిత ఎన్నికల సంఘం వద్ద రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసారు. అయితే, ఇప్పుడు ఈ వ్యవహారం హైకోర్టుకు చేరింది. కాగా, కొత్త పార్టీని భారీ బహిరంగ సభ ద్వారా ప్రకటించేందుకు కవిత ముహూర్తం ఫిక్స్ చేసారు. అదే విధంగా తాను పోటీ చేసే నియోజకవర్గం పైన కవిత ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటు ఖరారైంది. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం నాడు భారీ బహిరంగ సభ ద్వారా రాజకీయంగా కొత్త లక్ష్యం ప్రకటించేందుకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే 'తెలంగాణ ప్రజా జాగృతి'గా తన పార్టీ పేరు ఖరారు చేసారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న పార్టీ పేరు, జెండా, అజెండాను ఆమె లాంఛనంగా ప్రకటించనున్నారు. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. అయితే, తాజాగా ఢిల్లీ హైకోర్టులో కవిత పిటీషన్ దాఖలు చేసారు. ఎన్నికల సంఘం వేగంగా తమ దరఖాస్తు పరిశీలించి ఉత్తర్వులు ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కేసును న్యాయస్థానం మార్చి 19వ తేదీకి వాయిదా వేసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కొత్త పార్టీ ద్వారానే పోటీ చేయాలని కవిత నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జాగృతి బృందంతో కలిసి పార్టీ నిర్మాణ కసరత్తును ఆమె ముమ్మరం చేశారు. పార్టీ ప్రకటన.. వచ్చే ఎన్నికల్లో పోటీ కవిత తన స్వచ్ఛంద సంస్థ 'తెలంగాణ జాగృతి' పేరు స్ఫూర్తితో, కొత్త పార్టీకి 'తెలంగాణ ప్రజా జాగృతి' అని పేరు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఇక పసుపు, ఎరుపు రంగుల్లో పార్టీ జెండాను రూపొందిస్తున్నట్లు సమాచారం. గతంలో టీడీపీ వెంట బీసీ ఓటు బ్యాంక్ ఉండేది. ఆ ఓటు బ్యాంక్ ను తనవైపు తిప్పుకునేలా పసుపు టచ్ ఇస్తున్నారని పొలిటికల్ వర్గాల్లో నడుస్తున్న చర్చ. కాగా, కవిత వచ్చే ఎన్నికల్లో పోటీ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. తమ పార్టీకి కంచు కోటగా ఉంటూ.. ఎప్పుడు పోటీ చేసినా హరీష్ కు రికార్డు మెజార్టీ కట్టబెడుతున్న సిద్దిపేట నుంచి పోటీ చేయాలని కవిత భావిస్తున్నారు. సిద్దిపేట లేదా కామారెడ్డి నుంచి పోటీకి కవిత ఆలోచనలు చేయగా.. సిద్దిపేట ఖరారు చేసినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన తరువాత పలు సందర్భాల్లో హరీష్ ను టార్గెట్ చేస్తున్న కవిత.. ఇక, నేరుగా ఎన్నికల్లోనూ హరీష్ పైనే పోటీ చేయాలని డిసైడ్ అయినట్లు సమాచారం.

## తప్పని గ్యాస్ కష్టాలు.. ఇక కట్టెల పొయ్యే శరణ్యమా..?



జహీరాబాద్, మార్చి 19 : పశ్చిమాసియా యుద్ధం ప్రభావం.. పరోక్షంగా గ్యాస్ సిలిండర్ల సరఫరాపై పడింది. ఓవైపు గ్యాస్ కొరత లేదని అధికారులు చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో మాత్రం సిలిండర్లు దొరకని పరిస్థి తి నెలకొంది. ప్రధానంగా వాణిజ్య సిలిండర్ల సరఫరాను ఆయా కంపెనీలు నిలిపివేయ డంతో హోటల్స్ నిర్వాహకులకు గ్యాస్ కష్టాలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ కష్టాల నుంచి గట్టెక్కేందుకు కొందరు కట్టెల పొయ్యిలపై వంటలు చేస్తూ.. హోటళ్ల నిర్వహణ సాగిస్తున్నారు. మరికొందరు పాత పద్ధతిలో ఊకపొయ్యిలను వినియోగిస్తు న్నా రు. కట్టెలు, ఊక సక్రమంగా దొరక్క హో టళ్ల నిర్వహణ కష్టమవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జహీరాబాద్ పట్ట ణంలోని రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్, వీధుల్లో తోపుడు బళ్లపై బజ్జీలు, పకోడీలు విక్రయి స్తూ చాలామంది ఉపాధి పొందుతున్నారు. కాగా ప్రస్తుతం వాణిజ్య సిలిండర్ల సరఫరా నిలిపివేయడంతో చాలా మంది నిర్వాహ కులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే హోటల్స్‌లో గృహావసర గ్యాస్ సిలిండర్ల (డొ మెస్టిక్) వినియోగం లేకుండా అధికారులు ముమ్మర దాడులు చేస్తున్నారు. దీంతో గత రెండు రోజుల్లో అనేక ప్రాంతాల్లో చిన్నచిన్న హోటళ్లు మూతపడ్డాయి. వివాహాలతోపాటు శుభకార్యాల సీజన్ కావడంతో గ్యాస్ కొరతతో నిర్వాహకులు అవస్థలు పడుతు న్నారు.నిబంధనలు కఠినతరం చేసిన కంపె నీలు.. మరికొద్దిరోజులపాటు యుద్ధం కొన సాగి గ్యాస్ సరఫరా మరింత కష్టమైతే మా త్రం హోటళ్లు, టిఫిన్ సెంటర్ల మూతవే యడం తప్పదని చెబుతున్నారు. గృహావసర వినియోగదారులకు కూడా గ్యాస్ సిలిండర్లు సకాలంలో సరఫరా కాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో బుక్ చేసుకున్న రెండు రోజులకే సిలిండర్ అందజేసేవారు. ప్రస్తుతం కంపెనీలు నిబంధనలు కఠినతరం చేశాయి. దీంతో పట్టణాల్లో 25 రోజుల తర్వాత, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల తర్వాత గ్యాస్ బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చాలామంది కట్టెల పొయ్యిలను వినియోగిస్తున్నారు. ఎక్కడికక్కడే కట్టెలు, బొగ్గు ఆధారిత పొయ్యిలు దర్శనమిస్తున్నాయి. కరెంట్ స్టౌలనూ విరివిగా వాడుతున్నారు.వరుసగా పండుగలు రావడంతో గ్యాస్ సిలిండర్లు లభించకపోవడంతో వినియోదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. బ్లాక్‌లో రూ.1500 నుంచి 1600 వరకు కొనుగోలు చేసుకుంటున్నారు. గ్యాస్ కొరతతో వంట కలపకు డిమాండ్ ఏర్పడింది. వాటి ధర కూడా అమాంతం పెరిగింది. గతంలో వంట కలప క్వింటాల్ రూ.200 నుంచి రూ.300 ఉండగా.. ప్రస్తుతం రూ.500 వరకు చేరింది. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది వంట చెరకును దిగుమతి చేసుకుంటున్నారు. కాగా పట్టణాల్లో వంట కలప కొరత కారణంగా కూడా కొన్ని హోటళ్లు మూతపడుతున్నాయి. హోటల్లో పనిచేసే సిబ్బంది పని లేక ఇబ్బందులకు గురవుతున్నారు.

## రాష్ట్రంలో మరో రెండు రోజులు భారీ వర్షాలు..



తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఆదిలాబాద్ జిల్లాలో 8.7, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 16.1, మంచిర్యాల జిల్లాలో 9.6, నిర్మల్ జిల్లాలో 0.2 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. ఆయా జిల్లాల్లో అకాల వర్షాలు పత్తి, పుచ్చ, మామిడి, జొన్న, బొప్పాయి, వరి పంటలను దెబ్బతీసింది. రైతులు కల్లాలు, ఇండ్లలో ఆరబోసుకున్న పెసర, పసుపు పంటలు తడిసిపోయాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో రెండురోజులపాటు కురిసిన అకాల వాన అపార నష్టాన్ని తెచ్చి పెట్టింది. వీణవంక మండలంలో 50 మంది రైతులకు చెందిన 260 ఎకరాల్లో మక్క నేలకొరిగింది. శంకర పట్నం మండలం రాజాపూర్ గ్రామంలో చింతిరెడ్డి ఆదిరెడ్డి ఇంటి సమీపంలో కొబ్బరి చెట్టుపై భారీ పిడుగుపడి, మంటలు చెలరేగి దగ్ధమైంది. కరీంనగర్ రూరల్ మండలంలో 20 ఎకరాల్లో మక్కకు నష్టం వాటిల్లింది. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం కూనా రం, వెన్నంపల్లి, గంగారం, మంగ పేట గ్రామాల్లో సుమారు 500 ఎకరాల మక్క పంట నేలకొ రిగింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంటలు దెబ్బతిన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా పలుచోట్ల వివిధ పంటలు దెబ్బతిన్నాయి. కొందుర్గు మండల కేంద్రంలో మక్క జొన్న పంట దెబ్బతిన్నది. ఖమ్మం జిల్లా మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు, చింత కాని మండలాల్లో చేతికొచ్చిన మక్కజొన్న నేలవాలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో రైతులు కల్లాల్లో ఆరబెట్టిన మక్కజొన్న, మిర్చి తడిసిపోయింది.

## మోదీ, చిన్న మోదీపైనే నా పోరాటం

తమ పార్టీ ప్రభావం ఉంటుందన్నారు. యువత, మహిళలు, ఉద్యమంలో పనిచేసిన వారికి అవకాశం ఇస్తామని కవిత అన్నారు. శ్రీరామనవమి తర్వాత కొత్త పార్టీని అధికారికంగా ప్రకటిస్తానని, అంతకంటే ముందే తనకున్న పరిచయాలతో జాతీయ స్థాయి నేతలను కలిసి మద్దతు కోరతానని కవిత వెల్లడించారు. ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ అనే తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా తనను పోటీ చేయాలని కోరుతున్నారని కవిత పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో కొత్త పార్టీ ప్రభావం బలంగా ఉంటుందని.. ఇటీవలే వనపర్తి నుంచి పోటీ చేయాలని జాగృతి కార్యకర్తలు కోరారని ఆమె వెల్లడించారు.

## చమురు క్షేత్రాలకు పాకిన ఇరాన్ వార్..!

రాస్ లఫాన్ ఇండస్ట్రియల్ సిటీలో ఇరాన్ జరిపిన దాడుల్లో అగ్నిప్ర మాదం సంభవించినట్లు అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ నివేదించింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఎల్ఎన్జీ ఎగుమతిదారు అయిన ఖతార్ ఎనర్జీ ఇరాన్ దాడి తర్వాత తమ ప్రధాన గ్యాస్ కేంద్రానికి భారీ నష్టం వాటిల్లినట్లు ధృవీకరించింది. మంటలను అదుపులోకి తీసుకురావడానికి అత్యవసర సహాయక బృందాలను వెంటనే రంగంలోకి దించినట్లు తెలిపింది. అయితే ఈ దాడుల్లో ఎలాం టి ప్రాణనష్టం జరగలేదని పేర్కొంది. దోహాకు ఉత్తరాన 80 కిలోమీ టర్ల దూరంలో ఉన్న రాస్ లఫాన్, ఇంధన పరిశ్రమకు కేంద్రంగా ఉంది. అలాగే అనేక అంతర్జాతీయ కంపెనీలకు ఆతిథ్యం ఇస్తుంది. ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులకు పాల్పడవద్దని గల్ఫ్ దేశాలు హెచ్చరిస్తున్నా..ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా అదుపులేని పరిణామాలు సంభవిస్తాయని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ కౌంటర్ హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని ఇంధన మౌలిక సదుపా యాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకోవడం ప్రపంచ ఇంధన భద్రతకు ప్రత్యక్ష ముప్పు అని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పేర్కొంది. ఈ ఘటన లతో ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులతో ప్రపంచ ఇంధన మార్కెట్లకు, ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పులు తీవ్రమవుతున్నాయి. దీంతో అంతర్జాతీయంగా చమురు ధరలు కూడా పెరుగుతున్నాయి. యూరప్ మార్కెట్లలో క్రూడ్ ధర 107 డాలర్ల వరకూ వెళ్లింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఇది 150 డాలర్లకు కూడా వెళ్లే ప్రమాదం పొంచి ఉంది.

## రైతు భరోసా నిధుల జమకు ముహూర్తం ఖరారు

చేసేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నారు. ఎకరాకు మించి ఎంత పొలం ఉన్నా.. తొలి ఎకరానికి రూ.6 వేలు జమ చేస్తారు. దీని వల్ల లబ్ది దారులందిరికీ ఒకేసారి లబ్ది చేకూరనుంది. మిగతా ఎకరాలకు విడతల వారీగా డబ్బులు జమ చేస్తారు. ఈ నెల 22వ తేదీన సీఎం రేవంత్ నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో ఎకరం భూమికి రైతుల ఖాతాల్లో నిధులు విడుదల చేయనున్నారు. మొదటి విడతలో 70 లక్షల మంది రైతులకు నిధులు జమ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం రూ.3,590 కోట్లు ఖర్చు కానుంది. ఇక తొలి విడత జమ చేసిన 20 రోజుల తర్వాత రెండో విడత సొమ్ము, ఏప్రిల్ నెలాఖరుకల్లా మూడో విడత నగదు జమ చేస్తారు. మూడు విడతల్లోనే ఈ సారి నగదు జమ చేసే ప్రక్రియ పూర్తి కానుంది. కాగా.. రైతు భరోసా కొత్త దరఖాస్తులను కూడా అర్హుల నుంచి ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఫిబ్రవరి 2026లోగా కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. స్థానిక రైతు వేదికలు, రైతు విస్తరణ అధికారుల వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

## ట్రంప్ చెప్పినా వినని పావెల్!

మరింత రాజేసింది. ఫిబ్రవరిలో విడుదలైన టోకు ద్రవ్యోల్బణం (ట్రా×) గణాంకాలు కూడా అంచనాలను మించి 3.4 శాతానికి చేరడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు పెరగడం, ఇంధన ఖర్చులు ఆకాశాన్ని తాకడంతో.. వడ్డీ రేట్లు తగ్గిస్తే ద్రవ్యోల్బణం కట్టడి దాటిపోతుందన్న భయంతోనే పావెల్ బృందం రేట్లను యథాతథంగా ఉంచింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత కొంతకాలంగా వడ్డీ రేట్లను తగ్గించి అప్పుల భారాన్ని తగ్గించాలని ఫెడ్ చైర్ జెరోమ్ పావెల్‌పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. మే నెలలో పావెల్ పదవీకాలం ముగియనుండటంతో, ఆయన స్థానంలో రేట్ల తగ్గింపును గట్టిగా సమర్థించే కేవిన్ వార్ష్‌ను తీసుకురావాలని ట్రంప్ యోచిస్తున్నారు. అయినప్పటికీ, పావెల్ మాత్రం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఆర్థిక క్రమశిక్షణకే మొగ్గు చూపారు. 11-1 ఓట్ల మెజారిటీతో రేట్లను స్థిరంగా ఉంచిన కమిటీ.. ఈ ఏడాది చివరలో ఒకసారి రేట్ల తగ్గింపు ఉండొచ్చని చిన్న ఆశను మాత్రం మిగిల్చింది. ఒకటి అదుపులోకి రాని ద్రవ్యోల్బణం, రెండు బలహీనపడుతున్న కార్మిక మార్కెట్, మూడు ఇరాన్ వివాదంతో ఏర్పడిన అనిశ్చితి. ఐదు ఏళ్లుగా 2 శాతం ద్రవ్యోల్బణం లక్ష్యాన్ని చేరుకోవడంలో ఫెడ్ విఫలమవుతూనే ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచడం వల్ల మార్కెట్లలో కొంత నిరాశ ఎదురైనా, దీర్ఘకాలంలో ఇది ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడుతుందని నిపుణులు భావిస్తున్నారు. యుద్ధం గనుక మరింత ముదిరితే, భవిష్యత్తులో వడ్డీ రేట్లు పెరిగే అవకాశాలను కూడా ఫెడ్ తోసిపుచ్చలేదు.

## ఎల్పీజీ కొరత తీవ్రం



కనిపించిందని, ప్రస్తుతం దాదాపు 93% మంది వినియోగదారులు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నారని పెట్రోలియం శాఖ కార్యదర్శి సుజాతా శర్మ తెలిపారు. ఎల్పీజీ వినియోగదారులు ఓపికగా ఉండాలని, ఏజెన్సీల వద్ద గుంపులుగా చేరవద్దని ఆమె కోరారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న తర్వాత, ఏజెన్సీలకు వెళ్లకుండా హోమ్ డెలివరీ కోసం వేచి ఉండాలని, సిలిండర్లు ఇళ్లకు చేరుతాయని హామీ ఇచ్చారు. ఇరాన్, ఖతార్ పంచుకుంటున్న సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్‌దాడి చేయడంతో చమురు మంటలకు ఆజ్యం పోసినట్లయింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది, భారత్ కు చేసే రవాణాతో సహా, ప్రపంచ ఎల్ఎన్జి సరఫరాలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ దాడి చమురు, గ్యాస్ ధరలలో తక్షణ పెరుగుదలకు దారితీసింది. ఈ ప్రాంతంలోని ప్రధాన ఇంధన కేంద్రాలపై ఇరాన్ దాడులతో ప్రతిస్పందించింది. వీటిలో సౌదీ అరామ్కోకు అనుబంధంగా ఉన్న సామ్రెఫ్ రిఫైనరీతో పాటు, ఖతార్ , యూఏఈలోని గ్యాస్ సదుపాయాలు కూడా ఉన్నాయి.

# సౌదీ ఆయిల్ రిఫైనరీపై డ్రోన్ దాడి

- **ఇరాన్ చర్యతో మధ్యప్రాచ్యంలో**

**ఉద్రిక్తతలు మరింత తీవ్రం**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ సౌదీ అరేబియాలోని కీలక చమురు శుద్ధి కర్మాగారాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడింది. గురువారం తెల్లవారుజామున సౌదీ అరామ్‌కోకు చెందిన రిఫైనరీపై ఈ దాడి జరిగినట్లు ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.



ఎర్ర సముద్ర తీరంలోని యాన్బు పోర్టు సమీపంలో ఉన్న ఈ రిఫైనరీలో డ్రోన్ దాడి కారణంగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు సమాచారం. కర్మాగారానికి స్వల్ప నష్టం వాటిల్లినట్లు తెలుస్తుండగా, ప్రాణనష్టం వివరాలు ఇంకా వెల్లడికాలేదు. ఘటనపై అధికారులు నష్టాన్ని అంచనా వేస్తున్నారు.

ఇదే సమయంలో ఇరాన్ అంతకుముందు ఖతార్‌లోని కీలక ఇంధన మౌలిక సదుపాయాలపై కూడా దాడి చేసింది. ముఖ్యంగా రస్ లాఫాన్ ఇండస్ట్రియల్ సిటీని లక్ష్యంగా చేసుకున్నట్లు అంతర్జాతీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఇరాన్, అమెరికా--ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఘర్షణల నేపథ్యంలో ఇప్పటివరకు ఇరాన్‌లో సుమారు 1,300 మంది, లెబనాన్‌లో 900 మంది, ఇజ్రాయెల్‌లో 14 మంది మరణించినట్లు సమాచారం. ఈ దాడుల్లో 13 మంది అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోగా, 200 మందికి పైగా గాయపడినట్లు అమెరికా సైన్యం వెల్లడించింది.

# వెలుగులోకి జ్యోతిష్యుడి అరాచకాలు..



- **58 మహిళలపై లైంగికదాడుల ఆరోపణలు.. సీక్రెట్ కెమెరాలు స్వాధీనం**

బలగం టీవి, న్యూఢిల్లీ

మహారాష్ట్రలో ఓ జ్యోతిష్యుడు మాయమాటలతో మహిళలను మోసం చేస్తూ దారుణాలకు పాల్పడిన ఘటన సంచలనం రేపుతోంది. కష్టాల నుంచి గట్టెక్కిస్తానని నమ్మించి ఏకంగా 58 మంది మహిళలపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 67 ఏళ్ల అశోక్ ఖరత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, స్థానికంగా జ్యోతిష్యుడిగా గుర్తింపు పొందిన అశోక్ వద్దకు వివిధ వర్గాలకు చెందిన మహిళలు వచ్చేవారు. తాజాగా 35 ఏళ్ల మహిళ ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తనను హిప్నటైజ్ చేసి పలుమార్లు అత్యాచారం చేశాడని ఆమె పోలీసులకు తెలిపింది. కేసు నమోదు చేసిన పోలీసులు అశోక్ ఫామ్‌హౌస్‌లో సోదాలు నిర్వహించగా, అతడి కార్యాలయంలో సీక్రెట్ కెమెరాలు బయటపడ్డాయి. అక్కడి నుంచి స్వాధీనం చేసుకున్న పెన్‌డ్రైవ్‌లో 58 మంది మహిళలకు సంబంధించిన వీడియోలు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మర్చంట్ నేవీలో పనిచేసి పదవీ విరమణ అనంతరం జ్యోతిష్య రంగంలోకి వచ్చిన అశోక్, మహిళలకు మత్తు మందులు ఇచ్చి హిప్నటైజ్ చేసి దారుణాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. అశోక్‌కు ఉన్నతస్థాయి రాజకీయ నాయకులతో సంబంధాలున్నాయన్న ప్రచారం కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది.

# దూకుడు పెంచిన హైడ్రా

HYDRAA

**బలగం టీవి, హైదరాబాద్**

హైదరాబాద్‌లో నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణపై చర్యల్లో హైడ్రా మరింత దూకుడు పెంచింది. ప్రముఖ నాయకులు, సినీహీరోలు, బిల్డర్లు, పలుకుబడివున్న బడా నేతలు అనే తేడా లేకుండా హైడ్రా తన పనిని చేసుకుంటూ పోతోంది. చెరువుల ఆక్రమణలు, ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు, లేఔట్లు వేసినా భారీ పోలీస్ బందోబస్తుల మధ్య జేసీబీలతో కూల్చేస్తున్నారు. ఊహించిన దానికంటే హైడ్రాకు స్థానికులు, బాధితుల నుంచి మద్దతు లభిస్తోందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను విస్తరించాలని జిల్లాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి.

ఎన్ని చర్యలు చేపట్టినా నగరంలో జోరుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తూనే ఉన్నాయి. కబ్జాల కారణంగా గ్రేటర్ పరిధిలో ఉన్న గొలుసుకట్టు చెరువులు చాలా మేరకు వాటి విస్తీర్ణాన్ని కోల్పోయాయి. పార్కులు, ఖాళీ స్థలాలు, గుట్టలు, నాలాలు, చివరికి ఆలయాలు కబ్జాకు గురవుతున్నాయి. ఈ క్రమంలో వరద నీరు బయటకు పోయేందుకు సరైన ఏర్పాట్లు లేకపోవడంతో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ఈ విషయం చాలా సర్వేల్లో తేలింది. నగరంలో 9వేల కిలో మీటర్ల రోడ్లలో 5వేల కిలో మీటర్ల ప్రధాన రోడ్లుండగా, దాదాపు 10వేల కిలో మీటర్ల మేర వర్షం నీటి డ్రైన్లు అవసరం ఉంది. కానీ గ్రేటర్‌లో కేవలం వెయ్యి కిలో మీటర్లే వర్షం నీటి డ్రైన్లున్నాయి. ఒక వైపు కబ్జాలు.. మరో వైపు రోడ్లను విస్తరిస్తున్న క్రమంలో డ్రెయిన్ వాటర్ లైన్లు కనిపించకుండా పోతున్నాయి. దీనికితోడు అభివృద్ధి పేరుతో అపార్ట్‌మెంట్లు, కాంప్లెక్స్‌లు, మల్టీప్లెక్స్‌లు షాపింగ్ మాల్స్ ఇలా తదితర వాణిజ్య వ్యాపార భవంతులు వెలుస్తుండటంతో చినుకు పడితే సిటీలోని రోడ్లన్నీ చెరువులుగా మారుతున్నాయి.కాలనీలు, బస్తీలు నీట మునుగుతున్నాయి. ఈ క్రమంలో వరదలు ముంచెత్తని నగరమే లక్ష్యంగా హైడ్రా చర్యలు తీసుకుంటోంది.

పట్టణీకరణ శరవేగంగా పెరుగుతోంది. హైదరాబాద్‌లో 1975 నుంచి ఇప్పటి వరకు చూసుకుంటూ 6.2 రెట్లు జనాభా పెరిగింది. సహజ వనరులు మాత్రం తగ్గిపోతున్నాయి. 1975 – 2024 సంవత్సరాల మధ్య నగరంలో ఉన్న చెరువుల్లో 61 శాతం మాయమయ్యాయని ఎన్.ఆర్.ఎస్.సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) డేటా చెబుతోంది. ఈ క్రమంలో చెరువులు, కుంటలు, కాలువలను పునరుద్ధరించుకోవాల్సిన అవసరాన్ని హైడ్రా గుర్తించింది. ఇందులో భాగంగానే నగరంలో గొలుసుకట్టు చెరువులతోపాటు వాటిని అనుసంధానం చేసే వరద కాలువల పునరుద్ధరణపై హైడ్రా చర్యలు చేపట్టింది.

ఇప్పటికైనా మేల్కోకపోతే ఉన్న చెరువులు కూడా మాయమై.. వరద నీరు ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికే నగరంలో 30 వేల నాలాలు ఆక్రమణలకు గురైనట్టు హైడ్రా గుర్తించింది. జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ, ఫైర్ శాఖలకు చెందిన చట్టాలను హైడ్రాకు అప్పగించడం ద్వారా ఆక్రమణలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చర్యలు తీసుకుంటున్నారు. నగరంలో 24 చెరువుల పునరుద్ధరణను చేపట్టిన హైడ్రా, ఇప్పటికే 3 చెరువులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇదిలావుండగా చెరువులు, కాలువలు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ అంటే నగర ప్రజలకు స్పష్టమైన అవగాహన తీసుకొచ్చారు. దాంతో నిర్మాణ సంస్థలతోపాటు ఇల్లు కొనాలనుకునేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# ఇంధన కేంద్రాలపై దాడులపై భారత్ ఆందోళన

**బలగం టీవి, న్యూఢిల్లీ**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత ఉధృతమవుతున్నాయి. ఇరాన్--ఇజ్రాయెల్--అమెరికా మధ్య యుద్ధం 19 రోజులకు పైగా కొనసాగుతోంది. ఇరాన్‌లోని అణు కేంద్రాలు, గ్యాస్ రిఫైనరీలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండగా, ప్రత్యుత్తరంగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌తోపాటు అమెరికా ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేపడుతోంది. తమ ఎనర్జీ వ్యవస్థలపై దాడులు జరపడం శత్రువుల పెద్ద తప్పిదమని ఇరాన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. అవసరమైతే గల్ఫ్ దేశాల ఇంధన కేంద్రాలపై దాడులను విస్తరించేందుకు సిద్ధమని హెచ్చరించారు. మరోసారి తమపై దాడులు జరిగితే ఆయిల్ సదుపాయాలను పూర్తిగా ధ్వంసం చేస్తామని గట్టి వార్నింగ్ ఇచ్చారు.

ఇక ఈ యుద్ధ పరిస్థితులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే ఘర్షణలను నిలిపివేసి దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కారం సాధించాలని కోరింది. భారత్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ ఇంధన వ్యవస్థలపై జరుగుతున్న దాడులు ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ తరహా దాడులు ప్రపంచ ఇంధన రంగాన్ని మరింత అస్థిరపరుస్తాయని, అంతర్జాతీయ మార్కెట్లలో పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. చమురు సంస్థలు, గ్యాస్ ప్లాంట్లపై దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు.

# ఇరాన్ యుద్ధం త్వరలో ముగిస్తాం: అమెరికా రక్షణ మంత్రి



**బలగం టీవి, వాషింగ్టన్**

ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ కలిసి చేపట్టిన దాడులు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరాన్‌లో నాయకత్వ మార్పును లక్ష్యంగా చేసుకుని ప్రారంభమైన ఈ సైనిక చర్యలు ప్రస్తుతం చమురు క్షేత్రాలు, గ్యాస్ సదుపాయాలపై దాడుల దిశగా విస్తరించడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన కొరత, స్టాక్ మార్కెట్లలో అస్థిరత వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.

ఈ నేపథ్యంలో అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ యుద్ధాన్ని త్వరలో ముగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఇరాక్‌లో మరణించిన అమెరికా సైనికుల కుటుంబాలతో మాట్లాడినట్లు వెల్లడిస్తూ, పని పూర్తయ్యే వరకు వెనక్కి తగ్గవద్దని వారు తనను, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ను కోరినట్లు తెలిపారు. అయితే ఈ ఘర్షణ శాశ్వత యుద్ధంగా మారదని, గతంలో జరిగిన ఇరాక్ యుద్ధం తరహాలో దీర్ఘకాలం కొనసాగబోదని ఆయన తేల్చిచెప్పారు.

**ఇరాన్‌పై భారీ బాంబుదాడులు..**

**వేలాది లక్ష్యాలపై అమెరికా వైమానిక దాడులు**

ఇరాన్లోని భూగర్భ ఆయుధ నిల్వ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని 'ఆపరేషన్ ఎపిక్ ఫరీ'లో భాగంగా 5వేల పౌండ్లు (సుమారు 2,268 కేజీలు) బరువైన బాంబులను వినియోగించినట్లు అమెరికా సైన్యం వెల్లడించింది. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటి వరకు ఇరాన్‌లోని 7వేలకుపైగా సైనిక లక్ష్యాలు, మౌలిక సదుపాయాలపై దాడులు చేసినట్లు అధికారులు తెలిపారు.

యాంటీ-షిప్ మిస్సైళ్లు, నౌకాదళ ఆయుధ డిపోలు, సముద్ర మైన్ల నిల్వ కేంద్రాలు, యుద్ధ నౌకలు దాచిన భూగర్భ స్థావరాలపై భారీ బాంబులు వేశామని వివరించారు. ఈ దాడుల్లో 120కిపైగా యుద్ధ నౌకలు, 44 మైన్ లేయర్లు ధ్వంసమయ్యాయని చెప్పారు. ఇరుగు పొరుగు దేశాలపై దాడి చేసే ఇరాన్ సామర్థ్యాన్ని తగ్గించేందుకు ఆ దేశ తూర్పు ప్రాంతాల దిశగా వైమానిక దాడులను విస్తరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అమెరికా దాడుల వల్ల కొత్త బాలిస్టిక్ మిస్సైళ్ల తయారీ సామర్థ్యం ఇరాన్‌లో బాగా దెబ్బతిన్నదన్నారు. ఘర్షణ ప్రారంభంతో పోలిస్తే ఇప్పుడు అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు 90 శాతం తగ్గాయని తెలిపారు. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థ దాదాపు పూర్తిగా ధ్వంసమైందని, దీంతో ఆ దేశ రక్షణ పరిశ్రమలకు చెందిన వందలాది తయారీ యూనిట్లపై నేరుగా వైమానిక దాడులు చేయగలిగామని పేర్కొన్నారు. ఇరాన్‌కు చెందిన 120కిపైగా యుద్ధ నౌకలు, 11 జలాంతర్గాములు ధ్వంసమయ్యాయని లేదా మునిగిపోయాయని తెలిపారు. తదుపరి దశలో ఇరాన్ నౌకాదళ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మరింత భారీ దాడులకు సిద్ధమవుతున్నట్లు అమెరికా వెల్లడించింది.

మరోవైపు, తమ ఇంధన మౌలిక సదుపాయాలపై మళ్లీ దాడులు జరిగితే గల్ఫ్ దేశాల చమురు, గ్యాస్ సదుపాయాలను పూర్తిగా ధ్వంసం చేస్తామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ హెచ్చరించాయి. సౌత్ పార్స్ చమురు క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారంగా సౌదీ అరామ్‌కో, యూఏఈ టెర్మినల్స్, ఖతార్‌లోని ఎల్ఎన్‌జీ ప్రాజెక్టులను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని అంతర్జాతీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ పరిణామాల మధ్య యుద్ధాన్ని ఎలా నియంత్రించాలన్న అంశంపై అమెరికాపై ఒత్తిడి పెరుగుతుండగా, త్వరలో ఘర్షణకు ముగింపు పలుకుతామని చేసిన ప్రకటన అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.



# ఉత్తర కొరియా ఎన్నికల్లో కిమ్ ఏకగ్రీవ విజయం..!

- **99.93 శాతం ఓట్లు సాధించిన వర్కర్స్ పార్టీ.. ప్రతిపక్షం లేకుండా అన్ని స్థానాల్లో గెలుపు**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

ఉత్తర కొరియా పార్లమెంట్ ఎన్నికల్లో ఆ దేశ అధినేత కిమ్ జాంగ్ ఉన్ నేతృత్వంలోని వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా మరోసారి భారీ విజయాన్ని నమోదు చేసింది. మార్చి 15న జరిగిన 15వ సుప్రీం పీపుల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కిమ్ అనుకూల కూటమి 99.93 శాతం ఓట్లను సాధించినట్లు అధికారిక మీడియా వెల్లడించింది.

ఈ ఎన్నికల్లో మొత్తం 99.99 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. ప్రతీ నియోజకవర్గంలో ముందుగానే అధికార వ్యవస్థ ఆమోదించిన ఒక్క అభ్యర్థి మాత్రమే బరిలో నిలవగా, అన్ని స్థానాల్లో అధికార కూటమి అభ్యర్థులే గెలుపొందారు. మొత్తం 687 మంది ప్రతినిధులు --- కార్మికులు, రైతులు, మేధావులు, సైనిక సిబ్బంది, అధికారులు --- అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

**మిగిలిన 0.07 శాతం ఓట్లు ఎవరికీ?**

బ్యాలెట్ పేపర్‌లో ప్రతిపక్ష అభ్యర్థులు లేకపోవడంతో మిగిలిన 0.07 శాతం ఓట్లు ప్రత్యర్థులకు వెళ్లలేదు. అధికార అభ్యర్థిని తిరస్కరించిన ఓటర్లను సూచించే ఓట్లు అవి. దశాబ్దాల తర్వాత ఇలా 'నో' ఓట్లు నమోదైన విషయాన్ని రాష్ట్ర మీడియా బహిర్గతం చేయడం విశేషంగా మారింది. విదేశాల్లో లేదా సముద్రంలో పనిచేస్తున్న కారణంగా సుమారు 0.0037 శాతం ఓటర్లు ఓటు వేయలేకపోయినట్లు వెల్లడించారు. మరో అత్యల్ప శాతం ఓటర్లు స్వచ్ఛందంగా ఓటింగ్‌కు దూరంగా ఉన్నట్లు తెలిపారు. 2011లో తన తండ్రి మరణానంతరం అధికారం చేపట్టిన కిమ్ జాంగ్ ఉన్ అప్పటి నుంచి దేశంలో అత్యున్నత అధికారం నిర్వహిస్తున్నారు. 2019లో రాజ్యాంగ సవరణలతో ఆయన అధికారాన్ని మరింత బలపరిచినట్లు అంతర్జాతీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఉత్తర కొరియాలో సుప్రీం పీపుల్స్ అసెంబ్లీ దేశ పరిపాలనలో కీలకమైన వ్యవస్థగా పరిగణించబడుతుంది. ఎన్నికల్లో ఓటర్లు ముందుగా ఎంపిక చేసిన అభ్యర్థిని అంగీకరించడం లేదా తిరస్కరించడం మాత్రమే చేసే విధానం కొనసాగుతోంది. 1957 తర్వాత మొదటిసారిగా అభ్యర్థిని తిరస్కరించే అవకాశాన్ని ఓటర్లకు కల్పించినట్లు సమాచారం. కార్మికులు, రైతులు, మేధావులు, సైనిక సిబ్బంది తదితర వర్గాలకు చెందిన అభ్యర్థులు ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. 2011లో అధికారం చేపట్టిన కిమ్ జాంగ్ ఉన్‌కు అప్పటి నుంచి దేశంలో ప్రత్యక్ష రాజకీయ ప్రతిపక్షం లేదని విశ్లేషకులు చెబుతున్నారు



# హర్మూజ్ జలసంధిపై వైట్ హౌస్ కీలక వ్యాఖ్యలు

- **అమెరికా కంటే నాటో దేశాలకే ఎక్కువ లాభం..**
- **ఐరోపా బాధ్యత పెంచాలని ట్రంప్ ప్రభుత్వ సూచన**

**బలగం టీవి, వాషింగ్టన్**

ప్రపంచ ఇంధన సరఫరాకు కీలక మార్గంగా భావించే హర్మూజ్ జలసంధి అంశంపై వైట్ హౌస్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ జలసంధి తెరుచుకోవడం వల్ల నాటో మిత్రదేశాలకే అమెరికా కంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని పేర్కొంది.

వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన ఇంధన విధానాల వల్ల అమెరికా ఇప్పుడు చమురు నిల్వల విషయంలో స్వయం సమృద్ధిగా మారిందన్నారు. ఒకప్పుడు చమురు దిగుమతులపై ఆధారపడిన అమెరికా ప్రస్తుతం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని తెలిపారు. హర్మూజ్ జలసంధి తెరుచుకోవడం ప్రపంచ చమురు మార్కెట్‌ను స్థిరీకరించడమే కాకుండా ధరలు తగ్గేందుకు కూడా దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. అయితే దీనివల్ల ఐరోపా, నాటో మిత్రదేశాలకు ఎక్కువ లాభం కలుగుతుందని, అందుకే ఈ అంశంలో వారు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ట్రంప్ కోరుతున్నట్లు వెల్లడించారు. ఇక నాటో కూటమిలో ఇతర దేశాల భాగస్వామ్యంపై కూడా లీవిట్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెరికా తన సైనిక దళాలను నాటో దేశాల సరిహద్దుల్లో మోహరించేందుకు భారీగా ఖర్చు చేస్తోందని, ఇది ఆయా దేశాలకు రక్షణ కవచంలా పనిచేస్తోందన్నారు. గతంలో ఉన్న అన్యాయమైన వాణిజ్య ఒప్పందాలను సవరించేందుకు యూకే, యూరోపియన్ యూనియన్ దేశాలతో కొత్త ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు తెలిపారు. కూటమిలోని దేశాలు కేవలం అమెరికాపైనే ఆధారపడకుండా తమ రక్షణ కోసం తాము కూడా ఖర్చు చేయాలని, ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించడంలో చొరవ చూపాలని వైట్ హౌస్ డిమాండ్ చేసింది.

# ఈసీపై మమతా బెనర్జీ ఘాటు విమర్శలు

- **అధికారుల బదిలీలు రాజకీయ జోక్యమేనని ఆరోపణ.. ఎన్నికల ముందు ఉద్రిక్తతలు**

**బలగం టీవి, కోల్‌కతా**



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారుల భారీ బదిలీలపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యలు "అత్యున్నత స్థాయి రాజకీయ జోక్యం"గా పేర్కొంటూ భారత ఎన్నికల సంఘంపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే చీఫ్ సెక్రటరీ, హోమ్ సెక్రటరీ, డీజీపీతో పాటు 50కిపైగా ఉన్నతాధికారులను అకస్మాత్తుగా బదిలీ చేయడం ఆందోళన కలిగించే అంశమని ఆమె పేర్కొన్నారు. ఈ నిర్ణయం పరిపాలనను దెబ్బతీసే ప్రయత్నమని ఆరోపించారు. ఇటీవల చీఫ్ సెక్రటరీగా దుష్యంత్ నారియాలా బాధ్యతలు స్వీకరించగా, డీజీపీగా సిద్ధ్ నాథ్ గుప్తా నియమితులయ్యారు. కోల్‌కతా పోలీస్ కమిషనర్ సహా పలువురు ఉన్నతాధికారులు కూడా బదిలీ అయ్యారు. ఈ చర్యలు పూర్తిగా రాజకీయ ప్రేరణతోనే జరిగాయని మమతా బెనర్జీ అభిప్రాయపడ్డారు.

సంస్థలను రాజకీయాకరించడం రాజ్యాంగంపై నేరుగా దాడి చేసినట్లేనని ఆమె వ్యాఖ్యానించారు. ఓటర్ల జాబితాల ప్రచురణలో ఆలస్యం జరుగుతోందని, దీనివల్ల ప్రజల్లో అనిశ్చితి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కీలక భద్రతా సంస్థల నుంచి అధికారులు ఎంపికగా బదిలీ చేయడం రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నమని ఆరోపించారు. ఇక ఈ వ్యవహారంపై ఆమె ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్కు లేఖ రాసి తమ అభ్యంతరాలు తెలియజేశారు. పెద్ద ఎత్తున బదిలీలు సరైన కారణాలు లేకుండా జరిగాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఎన్నికల ఏర్పాట్ల సమీక్ష అనంతరం ఈ మార్పులు చేపట్టామని ఎన్నికల సంఘం వెల్లడించింది. బదిలీ అయిన అధికారులు ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా చూడాలని రాష్ట్రానికి సూచించింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరగనుండటంతో రాష్ట్రంలో రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగింది.

# బెంగాల్ ఎన్నికలకు బీజేపీ రెండో జాబితా విడుదల

**111 మంది అభ్యర్థుల పేర్ల ప్రకటన.. కీలక స్థానాల్లో సీనియర్ నేతలకు టికెట్లు**

**బలగం టీవి, కోల్‌కతా**



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ గురువారం తమ రెండో అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో మొత్తం 111 మంది అభ్యర్థుల పేర్లు, వారు పోటీ చేసే నియోజకవర్గాల వివరాలు ఉన్నాయి.

సీనియర్ నేత రేఖా పాత్ర హింగల్‌గంజ్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనుండగా, మరో సీనియర్ నేత రూపా గంగూలీ సోనార్పూర్ దక్షిణ్ నుంచి బరిలోకి దిగుతున్నారు. అలాగే సబిత బర్మన్ ఇటాహార్ నుంచి, స్వపన్ మజుందార్ బాంగాన్ దక్షిణ్ నుంచి పోటీ చేయనున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరగనున్నాయి. అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ను గద్దె దించేందుకు బీజేపీ గత కొంతకాలంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి. ఫలితాలు మే 4న వెల్లడికానున్నాయి.

## నారపల్లిలో విషాదం..
## హాస్టల్ గదిలో ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య...

**బలగం టీవీ, హైదరాబాద్:**



పండుగ పూట ఒక నిండు ప్రాణం బలైపోయింది. హైదరాబాద్‌లోని నారపల్లిలో ఓ ప్రైవేట్ హాస్టల్‌లో నివాసముంటున్న ఇంజనీరింగ్ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన బానోతు నందిని (20), నారపల్లిలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతోంది. కాలేజీ సమీపంలోని ఒక ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న నందిని, బుధవారం తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గది తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చిన హాస్టల్ యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న మేడిపల్లి పోలీసులు, మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. నందిని ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. పండుగ కోసం ఇంటికి రావాల్సిన కూతురు శవమై కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, నందిని ఫోన్ కాల్ డేటా మరియు ఇతర ఆధారాలను సేకరిస్తున్నారు. చదువులో ఒత్తిడా లేక ఇతర వ్యక్తిగత కారణాలా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## పదో తరగతి పరీక్షల్లో కలకలం
## నిజామాబాద్ జిల్లాలో హిందీ ప్రశ్నపత్రం లీక్...

**బలగం టీవీ, నిజామాబాద్:**




తెలంగాణలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లాలో పదవ తరగతి హిందీ ప్రశ్నపత్రం లీక్ కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పరీక్ష ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రశ్నపత్రం వాట్సాప్ గ్రూపుల్లో ప్రత్యక్షం కావడంతో విద్యాశాఖ అధికారులు మరియు పోలీసులు అప్రమత్తమయ్యారు. నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న క్లర్క్ ఉపేందర్, ఇన్విజిలేటర్ నిజాంపూర్ సాగర్ కలిసి హిందీ ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసి వాట్సాప్ గ్రూపుల్లోకి పంపారు. ఆపై బయటి వ్యక్తుల నుంచి సమాధానాలు తెప్పించుకునే ప్రయత్నం చేశారు. ఈ ప్రశ్నపత్రం బోధన్ మరియు మెండోరా మండలాల్లోని పలు వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. డీఈవో ఇచ్చిన నివేదిక ఆధారంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మరియు లీకేజీకి కారకులైన తొమ్మిది మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు/సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




## రాజన్న సిరిసిల్ల
## తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది పంచాంగ శ్రవణం

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

తెలుగు సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, జెడ్పీ మాజీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు చెప్పిన పంచాంగ శ్రవణాన్ని నాయకులు, కార్యకర్తలు శ్రద్ధగా విన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎల్‌బీనగర్ చౌరస్తాలో ఉద్రిక్తత
### మొయినాబాద్ డ్రగ్స్ ఘటనపై కాంగ్రెస్-బీఆర్ఎస్ నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు

**బలగం టీవీ, హైదరాబాద్:**

మొయినాబాద్ డ్రగ్స్ ఘటన నేపథ్యంలో ఎల్‌బీనగర్ చౌరస్తా వద్ద ఉగాది పర్వదినాన ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బుధవారం యూత్ కాంగ్రెస్ నాయకులు 'డ్రగ్ టెస్ట్' పేరిట 'సే నో డ్రగ్స్' అంటూ 'వైట్ ఛాలెంజ్' ప్రకటించి అంబేద్కర్ విగ్రహం వద్దకు బీఆర్ఎస్ నాయకులు రావాలని మీడియా ద్వారా సవాల్ విసిరారు. దీనికి స్పందించిన ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. అయితే వారిని కొద్ది దూరంలోనే పోలీసులు అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం దురదష్టకరమన్నారు. సవాళ్లు విసిరిన తర్వాత వాటికి సమాధానం చెప్పేందుకు వెనక్కి తగ్గడం కాంగ్రెస్ నాయకుల వైఫల్యాన్ని చూపుతోందన్నారు. ఇది వారి ద్వంద్వ వైఖరికి, చిల్లర రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎల్.బి.నగర్‌లో ఇంతవరకు లేని విధంగా ఉద్రిక్తతలు సష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రాంతానికి సంబంధం లేని వ్యక్తులు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. సవాళ్లు విసిరిన తర్వాత కార్యకర్తలకు అండగా నిలవకపోవడం బాధాకరమన్నారు. తాము ఎప్పుడైనా, ఎక్కడైనా డ్రగ్ టెస్ట్‌కు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తమతో ఉన్న కార్యకర్తలపై పూర్తి విశ్వాసం ఉందని, వారికి ఎలాంటి దురలవాట్లు లేవన్నారు. డ్రగ్స్ సంస్కృతిని తమ పార్టీ ఎప్పటికీ ప్రోత్సహించదని తెలిపారు. అలాగే తమ నాయకుడు కేటీఆర్‌పై చేసిన డ్రగ్స్ ఆరోపణలు కూడా నిరాధారమని, ఆయన కూడా ఎప్పుడైనా పరీక్షలకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ నాయకులు స్పందించకుండా మౌనం వహిస్తున్నారని విమర్శించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

ఇక మరోవైపు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల పేరిట యువతను డ్రగ్స్‌కు అలవాటు చేస్తున్నారని ఎమ్మెల్యేపై ఆరోపించారు. డ్రగ్స్ తీసుకునే వారికి బీఆర్ఎస్ నిలయంగా మారిందని విమర్శించారు. గతంలో యూత్ కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుని లీడర్‌గా ఎదిగిన సుధీర్ రెడ్డి ఇప్పుడు యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలో రాజకీయంగా గట్టి సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## భద్రాద్రి రామయ్య కళ్యాణానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

- **ఈ నెల 27న తిరుకళ్యాణ మహోత్సవం...**

**బలగం టీవీ, హైదరాబాద్:**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైభవంగా జరగనున్న శ్రీరామ నవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి అధికారిక ఆహ్వానం అందింది. బుధవారం దేవాదాయ శాఖ ప్రతినిధులు, ఆలయ అర్చకులు ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ నెల 19 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు శ్రీరామ నవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ నెల 27న లోకకళ్యాణం కోసం నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం జరగనుంది. ఈ వేడుకలో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ ఆహ్వాన కార్యక్రమ సమయంలో ముఖ్యమంత్రి వెంట పలువురు ప్రముఖులు ఉన్నారు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి. రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి. దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈవో దామోదర్ రావు మరియు ఇతర ప్రజాప్రతినిధులు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రాచలం క్షేత్రం



సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం మరియు దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## చిన్నారుల అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి



- **రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
- **శభాష్ పల్లి గ్రామంలో అంగన్వాడీ భవనానికి భూమి పూజ చేసిన విప్**

**బలగం టీవీ, వేములవాడ**

చిన్నారుల అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయాని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. గురువారం వేములవాడ అర్బన్ మండలంలోని శభాష్‌పల్లి గ్రామంలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవనానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు...అనంతరం అదే గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలను అందజేశారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల శారీరక మానసిక అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించే కేంద్రాలుగా ఇవి కీలకమని తెలిపారు. కొత్త భవనం నిర్మాణంతో పిల్లలకు సురక్షిత వాతావరణం, మెరుగైన సదుపాయాలు లభిస్తాయని చెప్పారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, పోషణ రంగాల్లో నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని వివరించారు.. అలాగే నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందరికీ చేరేలా కృషి చేయాలని కోరారు.. కొత్త ఇళ్లలోకి ప్రవేశించిన లబ్ధిదారులను అభినందించి, పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారులకు తెలియజేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా చర్యలు కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు...



## మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట,

- **రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
- **రూ. 30 లక్షలతో నూతన భవనాలకు శంకుస్థాపన చేసిన విప్**

**బలగం టీవీ, జగిత్యాల:**

మహిళల ఆర్థిక స్వావలంబన మరియు స్వయం సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని పోసానిపేట మరియు చింతకుంట గ్రామాల్లో సుమారు 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న మూడు మహిళా సమైక్య సంఘం నూతన భవనాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. రూ. 30 లక్షలు. పోసానిపేట మరియు చింతకుంట గ్రామాలు. మహిళా సంఘాల కార్యకలాపాలకు శాశ్వత వేదికను కల్పించడం. శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మహిళల పాత్ర విస్మరించలేనిదని, మహిళా సంఘాలు బలోపేతం అయితేనే ఆయా కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా సంఘాలకు అవసరమైన భవనాలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్వయం సహాయక సంఘాల ద్వారా



మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

"మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఈ నూతన భవనాలు మహిళా సంఘాల బలోపేతానికి కార్యక్షేత్రాలుగా మారుతాయి." --- ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు మరియు పెద్ద ఎత్తున మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఓయూలో నిరసన జ్వాల

**బలగం టీవీ, హైదరాబాద్:**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద దీక్షూం (బిఆర్ఎస్ విద్యార్థి విభాగం) ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దీక్షూం నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్ నేతృత్వం వహించారు.

ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయకపోవడం వల్ల వేలాది మంది పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించలేదనే సాకుతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను ఆపుతున్నాయని, దీనివల్ల పైచదువులకు మరియు ఉద్యోగాలకు ఆటంకం కలుగుతోందని మండిపడ్డారు. విద్యా రంగాన్ని ప్రభుత్వం విస్మరిస్తోందని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం తగదని శ్రీకాంత్ ముదిరాజ్ హెచ్చరించారు. "ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేయకపోతే




రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. విద్యార్థుల హక్కుల కోసం దీక్షూం ఎల్లప్పుడూ ముందుంటుంది." --- శ్రీకాంత్ ముదిరాజ్, దీక్షూం నాయకులు ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## యూట్యూబర్ వైష్ణవి హత్య కేసు... కోరుట్లలో నిరసన



### నిందితులకు ఉరి శిక్ష విధించాలని కుటుంబ సభ్యుల రాస్తారోకో

**బలగం టీవీ, కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో గురువారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. యూట్యూబర్ గంధం వైష్ణవి (20) హత్య కేసులో నిందితులకు ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు కొత్త బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై రాస్తారోకో, ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా కలప దుంగలకు నిప్పంటించి రహదారిని దిగ్బంధం చేయడంతో సుమారు గంటపాటు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. వైష్ణవి ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ నిందితులకు కఠిన శిక్ష విధించాలని నినాదాలు చేశారు. నిందితుల పట్ల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రధాన నిందితుడు హరిబాబు కుటుంబ సభ్యులందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ సురేష్‌బాబు, ఎస్ఐ చిరంజీవితో బాధిత కుటుంబ సభ్యులు వాగ్వాదానికి దిగారు. పోలీసులు వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ కొంతసేపు ఆందోళన కొనసాగింది. నిందితుడు హరిబాబు కుటుంబ సభ్యులను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, కేసులో కఠిన శిక్ష పడేలా సాక్ష్యాలు సేకరిస్తున్నామని పోలీసులు వివరించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు. రాస్తారోకో, ధర్నా కారణంగా గంటపాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

# హర్మూజ్‌లోని 22 నౌకలను తెచ్చేందుకు కేంద్రం సిద్ధం

**బలగం టీవి, న్యూఢిల్లీ**

పశ్చిమాసియా యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక ఇంధన మార్గమైన హర్మూజ్ జలసంధి వద్ద చిక్కుకున్న 22 భారత నౌకలను స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. భారత్‌కు చమురు సరఫరా చేస్తున్న ఈ నౌకలలో కొన్ని భారతదేశానికి చెందినవే కాగా, మరికొన్ని విదేశీ సంస్థలవిగా ఉన్నాయి.

ఇటీవల రెండు నౌకలు సురక్షితంగా భారత్‌కు చేరుకోగా, మిగిలిన నౌకలను కూడా వెంటనే తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. యుద్ధ పరిస్థితులు సమీప కాలంలో తగ్గే సూచనలు కనిపించకపోవడంతో అవసరమైతే ఇండియన్ నేవీని రంగంలోకి దించాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం.

భారత్ ఇంధన అవసరాల కోసం ఈ నౌకలు తిరిగి చేరుకోవడం అత్యంత కీలకంగా భావిస్తున్నారు. ప్రస్తుతం 22 నౌకల్లో 20 నౌకలు చమురు సరఫరాకు సంబంధించిన కార్గో షిప్స్‌గా ఉన్నాయి. వీటిలో కలిపి సుమారు 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎల్ఎన్‌జీ, 3.21 లక్షల టన్నుల ఎల్పీజీ, 16.76 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ నిల్వలున్నట్లు అధికారులు గుర్తించారు.

యుద్ధ సంక్షోభం కారణంగా ఈ నౌకల ప్రయాణం కష్టతరమై ఎక్కడికక్కడే నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. దీంతో వాటి లొకేషన్‌లను గుర్తించి రక్షణ కల్పిస్తూ సురక్షితంగా తరలించేందుకు కేంద్రం అనేక సంస్థలతో సమన్వయం చేస్తోంది. ???



### పశ్చిమాసియా పరిస్థితులపై

# విదేశీ నేతలతో మోడీ చర్చలు

**బలగం టీవి, న్యూఢిల్లీ**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంలతో టెలిఫోన్‌లో విడివిడిగా చర్చలు జరిపారు. పశ్చిమాసియాలో తక్షణమే ఉద్రిక్తతలు తగ్గి శాంతి, సుస్థిరత పునరుద్ధరించాల్సిన అవసరాన్ని మోడీ ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. అంతర్జాతీయ ఇంధన రవాణాకు కీలక మార్గమైన హర్మూజ్ జలసంధి ద్వారా నౌకలు సురక్షితంగా, స్వేచ్ఛగా రాకపోకలు జరగాలని ఆకాంక్షించారు.

ఒమన్ సుల్తాన్‌తో చర్చలు సానుకూలంగా సాగినట్లు మోడీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఆ దేశ ప్రజలకు ముందస్తుగా ఈద్ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చర్చలు, దౌత్యపరమైన చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇరుపక్షాలు అంగీకరించినట్లు తెలిపారు. ఒమన్ సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించడాన్ని భారత్ ఖండించినట్లు కూడా పునరుద్ఘాటించారు.

మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో కూడా పశ్చిమాసియా పరిస్థితులపై విస్తృతంగా చర్చించిన మోడీ, ఉద్రిక్తతల తగ్గింపుకు ఉమ్మడి కట్టుబాటును వ్యక్తం చేశారు. చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే శాంతి సాధ్యమని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 28న ఇరాన్పై అమెరికా--ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైన తర్వాత ఒమన్ సుల్తాన్‌తో మోడీ మాట్లాడడం ఇది రెండోసారి. ఇదే సందర్భంలో సౌదీ అరేబియా, బహ్రెయిన్, యుఎఇ, జోర్డాన్, ఇజ్రాయెల్, ఇరాన్‌లతో సహా పలువురు ప్రపంచ నేతలతో కూడా మోడీ సంప్రదింపులు జరిపారు.

# అంగన్‌వాడీ స్మార్ట్‌ఫోన్ల కొనుగోలులో స్కాం




- **బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపణలు**

**బలగం టీవి, హైదరాబాద్**

వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖకు సంబంధించిన స్మార్ట్‌ఫోన్ల కొనుగోలులో అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ పథకం కింద అంగన్‌వాడీ కార్మికులకు అందించాల్సిన స్మార్ట్‌ఫోన్ల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు.

అంగన్‌వాడీ కార్మికులకు స్మార్ట్‌ఫోన్లు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలోనే నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. 2024లో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ఉన్న సమయంలో ఒక్కో మొబైల్ ఫోన్‌కు రూ.11,800 వరకు బడ్జెట్ నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ ఫోన్లు ఇంటింటికి వెళ్లి డేటా సేకరణ, పోషణ్ అభియాన్ సేవల మెరుగుదలకు ఉపయోగపడతాయని వివరించారు. మంత్రి సీతక్క శాఖలో అంగన్‌వాడీ కార్మికుల కోసం 38,130 స్మార్ట్‌ఫోన్ల కొనుగోలుకు రూ.54 కోట్ల టెండర్ ఇచ్చారని క్రిశాంక్ తెలిపారు. అయితే వాస్తవానికి ఫోన్ల కొనుగోలుకు రూ.44 కోట్లు మాత్రమే ఖర్చు చేసి, మిగిలిన రూ.10 కోట్లను మెయింటెనెన్స్ పేరుతో చూపుతున్నారని ఆరోపించారు.

శాంసంగ్ A06 (4+B RAM, 64+B స్టోరేజ్) ఫోన్ మార్కెట్‌లో సుమారు రూ.8,249 ఉండగా, ప్రభుత్వం రూ.11,650గా చూపిందని ఆయన పేర్కొన్నారు. దీంతో సుమారు రూ.10 కోట్ల వరకు అక్రమాలు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్మికులు జీతాల కోసం రోడ్లపైకి వస్తున్న సమయంలో, వారికి అందాల్సిన నిధులను కూడా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని క్రిశాంక్ మండిపడ్డారు. అవుట్‌డేటెడ్ మొబైల్ ఫోన్లు ఇచ్చి కార్మికులను మోసం చేశారని ఆరోపించారు.




# కేరళ సీఎం పినరయి విజయన్ నామినేషన్

- **కేరళ అసెంబ్లీ ఎన్నికల వేడి.. సీఎం ఏడోసారి బరిలోకి**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. సీపీఎం సీనియర్ నేత, ముఖ్యమంత్రి పినరయి విజయన్ గురువారం కన్నూరు జిల్లా ధర్మదం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో తలస్సేరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకున్న ఆయనను స్థానిక అధికారులు స్వాగతించారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి కేకే రఘేష్, సీనియర్ నేత ఈపీ జయరాజన్, అసెంబ్లీ స్పీకర్ ఏఎన్ షంసీర్, పొలిటికల్ సెక్రటరీ పి. శశి తదితరులు హాజరయ్యారు.

ఎనభై ఏళ్ల పినరయి విజయన్ తన రాజకీయ జీవితంలో ఏడోసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. ధర్మదం నుంచి ఇది మూడోసారి పోటీ. 2016, 2021 ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అంతకుముందు మూడుసార్లు కుతుపరంబ, ఒకసారి పయ్యన్నూరు నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించారు. ఇక ఈసారి ధర్మదం నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ తరపున అబ్దుల్ రషీద్ బరిలో నిలవగా, బీజేపీ అభ్యర్థిగా కె. రంజిత్ పోటీ చేస్తున్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరగనుండగా, ఫలితాలు మే 4న వెల్లడికానున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం మే 23తో ముగియనుంది.

# తెలంగాణలో మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు

**బలగం టీవి, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో పలుచోట్ల మంగళ, బుధవారాల్లో కురిసిన అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇదే సమయంలో వాతావరణ శాఖ మరో కీలక హెచ్చరిక జారీ చేసింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు నుంచి మూడు రోజులు ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కొన్నిచోట్ల వడగండ్ల వానలు పడే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.

దాదాపు అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. అకాల వర్షాలు పంటలకు మరింత నష్టం కలిగించే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బుధవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఆదిలాబాద్ జిల్లాలో 8.7 మిల్లీమీటర్లు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 16.1 మిల్లీమీటర్లు, మంచిర్యాల జిల్లాలో 9.6 మిల్లీమీటర్లు, నిర్మల్ జిల్లాలో 0.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అకాల వర్షాలతో పత్తి, మక్కజొన్న, వరి, పుచ్చకాయ, మామిడి, జొన్న, బొప్పాయి వంటి పంటలు దెబ్బతిన్నాయి. రైతులు కల్లాల్లో, ఇండ్ల వద్ద ఆరబెట్టిన పెసర, పసుపు పంటలు తడిసిపోయాయి.



వీణవంక మండలంలో సుమారు 50 మంది రైతులకు చెందిన 260 ఎకరాల్లో మక్క నేలకొరిగింది. శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామంలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడి మంటలు చెలరేగి దగ్ధమైంది. కరీంనగర్ రూరల్ మండలంలో 20 ఎకరాల్లో మక్క పంట నష్టపోయింది.

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 500 ఎకరాల మక్క పంట నేలకొరిగింది. ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కూడా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొందుర్గు మండల కేంద్రంలో మక్కజొన్న పంట నష్టం వాటిల్లింది.

ఖమ్మం జిల్లా మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు, చింతకాని మండలాల్లో చేతికొచ్చిన మక్కజొన్న నేలవాలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో కల్లాల్లో ఆరబెట్టిన మక్కజొన్న, మిర్చి తడిసిపోయాయి.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై విచారణ ఏప్రిల్ 22కు వాయిదా

**బలగం టీవి, న్యూఢిల్లీ**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై దాఖలైన పిటిషన్లపై విచారణ మరోసారి వాయిదా పడింది. ఏప్రిల్ 22న ఈ పిటిషన్‌లపై విచారణ చేపడతామని గురువారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. కాగా, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నియామకాల్లో తమకు అన్యాయం జరిగిందని 2024 ఆగస్టు 4న దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ నియామకాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్ కోటాలో ఎంపిక చేయడాన్ని వారు సవాల్ చేశారు. సుదీర్ఘ వాదనల తర్వాత.. కాంగ్రెస్ సర్కార్ ప్రతిపాదనలతో ఎమ్మెల్సీలుగా నియమితులైన కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల నియామకాన్ని గతేడాది ఆగస్టు 13న సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై విచారణ కొనసాగి స్తోంది. ఈక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ తరపున సీనియర్ అడ్వొకేట్ సంజయ్ ఎం నూలీ ఇంప్లీడ్ అప్లికేషన్(ఐఏ) దాఖలు చేశారు. అలీఖాన్ ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారని, ఆయనను ఎమ్మెల్సీగా కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. అయితే... ఈ పిటిషన్లపై గత నెల 3వ తేదీన విచారణ జరిపిన ధర్మాసనం.. తెలంగాణలో గవర్నర్ కోటాలో కొత్తగా చేపట్టబోయే ఎమ్మెల్సీ నియామకాలకు గత సుప్రీంకోర్టు ఆదేశాలు అడ్డంకులు కాదని స్పష్టం చేసింది. మంత్రి వర్గం సిఫారసు చేసే పేర్లపై స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవచ్చని తేల్చి చెప్పింది. ఈ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేసింది.

# భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**బలగం టీవి, భద్రాచలం**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు గురువారం సంప్రదాయబద్ధంగా శ్రీకారం చుట్టారు. ఉత్సవాంగ స్నపనంతో ఈ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా తెల్లవారుజామున 4 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన చేసి ఉగాది వేపపూత ప్రసాదాన్ని నివేదించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పాల్గొనే రుత్వికులు, సిబ్బందికి భద్రాద్రి దేవస్థానం ఏఈవో శ్రావణ్ కుమార్ దీక్ష వస్త్రాలను అందజేశారు.

మూలవరులకు అభిషేకం నిర్వహించగా, బేడా మండపంలో ఉత్సవమూర్తులకు ఉత్సవాంగ స్నపన కార్యక్రమం చేపట్టారు. దీంతో వసంతపక్ష బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.

సాయంత్రం గోవిందరాజస్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశముండటంతో దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది.



## 14 డీసీసీలకు కమిటీలు

**బలగం టీవి, హైదరాబాద్**

రాష్ట్రంలో 14 డీసీసీలకు పూర్తిస్థాయి కమిటీలను టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ గురువారం ప్రకటించారు. ఇప్పటికే 33 జిల్లాలకు డీసీసీలను నియమించగా తాజాగా 14 డీసీసీ కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీల్లో వైస్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శి పదవులతో పాటు పూర్తి స్థాయి కమిటీలను నియామించారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఈ నిర్ణయం వెలువరించారు. నాగర్న కర్నూల్, పెద్దపల్లి, మెదక్, నిర్మల్, ఖమ్మం, కామారెడ్డి, మంచిర్యాల, ఆదిలాబాద్, వనపర్తి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, యాదాద్రి భువనగిరితో కలిపి మొత్తం 14 జిల్లాల డీసీసీలు ఇందులో ఉన్నాయి.

# "ప్రజాపాలనలో రైతు ఉత్సవాలు"కు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



**నాలుగు రోజుల కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి**

**బలగం టీవి, హైదరాబాద్**

ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న "ప్రజాపాలనలో రైతు ఉత్సవాలు" కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రిని కలిసి అధికారిక ఆహ్వానం అందజేశారు.

**"ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా కార్యక్రమాలు**

ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యాచరణలో భాగంగా నాలుగు రోజులపాటు ఈ రైతు ఉత్సవాలను నిర్వహించనుంది. రాష్ట్రవ్యాప్తంగా రైతులతో ప్రత్యక్షంగా మమేకం కావడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశంగా పేర్కొంటున్నారు.

ఈ నెల 22న సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ కర్మాగారాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించి రైతులకు అంకితం చేయనున్నారు. అదే ప్రాంతంలో రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రిఫైనరీ యూనిట్‌కు శంకుస్థాపన చేయనున్నారు.

**రైతులతో ముఖాముఖి సమావేశం**

కార్యక్రమం సందర్భంగా స్థానిక రైతులతో ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోనున్నారు. అనంతరం తొలివిడత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.



# కేసీఆర్ చిత్రపటానికి రైతుల పాలాభిషేకం

**"రైతు బాంధవుడా మళ్లీ రావాలి" నినాదాలు.. ఉగాది సందర్భంగా గ్రామంలో కార్యక్రమం**

**బలగం టీవి, ఆదిలాబాద్**

ఉగాది పర్వదినం సందర్భంగా ఇచ్చోడ మండలం ముక్రా(కే) గ్రామంలో రైతులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పుష్పాభిషేకం, పాలాభిషేకం నిర్వహించారు. "రైతు బాంధవుడా మళ్లీ మీరే రావాలి" అంటూ నినాదాలు చేశారు.

కాంగ్రెస్ పాలనలో రైతులకు భరోసా లేకపోవడం, రుణమాఫీ అమలు కాకపోవడం, కరెంట్ సరఫరా సమస్యలతో రైతుల జీవితం కష్టాల్లో పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తేనే రైతులకు నిజమైన పండుగ వస్తుందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతు బంధు పథకం ద్వారా పంట పెట్టుబడులు సమయానికి అందేవని, ప్రస్తుతం పథకాలు కాగితాలకే పరిమితమవుతున్నాయని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్‌తో పాటు విట్టల్, దత్త, వెంకటి, సంతోష్, మారుతి, రావ్ సాబ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి స్కైట్రాక్స్ అవార్డు

- **'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఏసియా'గా ఐదోసారి ఎంపిక**

**బలగం టీవి, హైదరాబాద్**

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రతిష్టాత్మకమైన స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌పోర్ట్ అవార్డ్స్‌లో మరోసారి మెరిసింది. "బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఏసియా" అవార్డును గురువారం (మార్చి 19) అందుకుంది. ఈ అవార్డును హైదరాబాద్ విమానాశ్రయం ఐదోసారి గెలుచుకోవడం విశేషం.

**ప్రయాణికుల సర్వే ఆధారంగా ఎంపిక**

ప్రపంచవ్యాప్తంగా ప్రయాణికుల అభిప్రాయాలు, సమగ్ర సర్వేలు ఆధారంగా ఈ గుర్తింపు లభించింది. చెక్-ఇన్, భద్రతా తనిఖీలు, ఇమిగ్రేషన్, బోర్డింగ్ ప్రాంతాలు, ట్రాన్స్ఫర్లు, చేరిక సేవలు వంటి ముఖ్య విభాగాల్లో సిబ్బంది స్నేహపూర్వకత, వృత్తిపరమైన నైపుణ్యం, సమర్థత, వినియోగదారుల సహకారం వంటి అంశాలను పరిశీలించి అవార్డును ప్రకటించారు.

'బెస్ట్ రీజినల్ ఎయిర్‌పోర్ట్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఏసియా' విభాగంలో రెండో స్థానం సాధించిన ఈ విమానాశ్రయం, 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఏసియా' విభాగంలో మూడో స్థానంలో నిలిచింది. అలాగే సంవత్సరానికి 20--30 మిలియన్ ప్రయాణికుల సామర్థ్యం గల విమానాశ్రయాల విభాగంలో ప్రపంచవ్యాప్తంగా ఎనిమిదో ర్యాంకు దక్కించుకుంది.

ప్రయాణికులకు సౌకర్యవంతమైన, అంతరాయం లేని ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు తీసుకున్న చర్యల ఫలితంగానే ఈ గుర్తింపు లభించిందని విమానాశ్రయ వర్గాలు పేర్కొన్నాయి. భవిష్యత్తులో కూడా సేవల ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు కృషి చేస్తామని తెలిపారు.





# వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణకు కోర్టును ఆశ్రయించిన గంభీర్

- డీప్‌ఫేక్ వీడియోలు, అనుమతి లేని వ్యాపారాలపై సివిల్ దావా

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా పేరు, ముఖం, గొంతును వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా తప్పుడు ప్రచారానికి వాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టును కోరుతూ ఆయన సివిల్ దావా దాఖలు చేశారు. ఈ కేసులో మొత్తం 16 మందిని ప్రతివాదులుగా చేర్చారు.

ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో గంభీర్ చెప్పని మాటలను ఆయన చెప్పినట్లుగా చూపిస్తూ డీప్‌ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆయన కోచ్ పదవికి రాజీనామా చేసినట్లు సృష్టించిన ఒక నకిలీ వీడియోకు లక్షల సంఖ్యలో వీక్షణలు రావడంతో పాటు, సీనియర్ ఆటగాళ్లపై విమర్శలు చేసినట్లుగా ఉన్న మరో క్లిప్ కూడా విస్తృతంగా ప్రచరించింది. ఈ తప్పుడు సమాచారం వల్ల ప్రజల్లో గందరగోళం ఏర్పడటమే కాకుండా తన వృత్తిపరమైన ప్రతిష్ట దెబ్బతింటోందని గంభీర్ ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా ఫోటోలు ఉపయోగించి పోస్టర్లు, ఉత్పత్తులు విక్రయిస్తున్న ఈ-కామర్స్ సైట్లు, ప్రముఖ సోషల్ మీడియా అకౌంట్లపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసులో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలతో పాటు మెటా, గూగుల్, యూట్యూబ్ తదితర టెక్ దిగ్గజాలను ప్రతివాదులుగా చేర్చారు. తన పేరు, గుర్తింపును దుర్వినియోగం చేసినందుకు రూ.2.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని గంభీర్ కోర్టును కోరారు. అలాగే సోషల్ మీడియాలో ఉన్న నకిలీ వీడియోలు, పోస్టులను వెంటనే తొలగించాలని, భవిష్యత్తులో తన పేరు లేదా గొంతును తప్పుడు ప్రచారం కోసం వాడకుండా శాశ్వత నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై స్పందించిన గంభీర్.. "నా పేరు, ముఖం, గొంతును తప్పుడు మార్గాల్లో వాడుతున్నారు. ఇది కేవలం వ్యక్తిగత విషయం మాత్రమే కాదు, వ్యక్తిగత గౌరవం, చట్టపరమైన హక్కులకు సంబంధించిన అంశం" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేసు ఢిల్లీ హైకోర్టులో విచారణలో ఉంది.



# టీమిండియాకు బౌలింగ్ సమస్య

- బుమ్రాపైనే ఎక్కువ భారం పడుతోంది
- భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

**బలగం టీవి, న్యూఢిల్లీ**

బ్యాటింగ్‌లో బలంగా ఉన్న టీమిండియాకు బౌలింగ్ విభాగంలో సమస్యలు ఉన్నాయని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం జట్టు బౌలింగ్ బాధ్యతను జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడే మోస్తున్నాడని ఆయన వ్యాఖ్యానించాడు.

ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో బుమ్రా తప్ప మిగతా బౌలర్లు మెరుగైన ప్రదర్శన చేయలేదని అశ్విన్ పేర్కొన్నాడు. వరుణ్ చక్రవర్తి వికెట్లు సాధించినప్పటికీ ఎక్కువ పరుగులు ఇచ్చాడని, ప్రస్తుతం బుమ్రా తర్వాత మొహమ్మద్ సిరాజ్ మాత్రమే మ్యాచ్ విన్నర్‌గా కనిపిస్తున్నాడని అభిప్రాయపడ్డాడు. రానున్న వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని బౌలింగ్ విభాగాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఉందని అశ్విన్ సూచించాడు. ఇప్పటి నుంచే జట్టు యాజమాన్యం ఈ అంశంపై దృష్టి సారించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించాడు.



# అక్షర్ పటేల్‌కు పుజారా సూచనలు

- ఐపీఎల్‌లో దూకుడుగా వ్యవహరించాలని వ్యాఖ్య

**బలగం టీవి, న్యూఢిల్లీ**

రానున్న ఐపీఎల్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్కు భారత మాజీ క్రికెటర్ చటేశ్వర్ పుజారా పలు కీలక సూచనలు చేశాడు. జట్టు విజయపథంలో ముందుకు సాగాలంటే కెప్టెన్‌గా అక్షర్ తన పద్ధతిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు.

అక్షర్ మైదానంలో చాలా ప్రశాంతంగా ఉంటాడని, అయితే ఐపీఎల్ వంటి తీవ్ర ఒత్తిడి ఉండే టోర్నీల్లో ఇది సరైన విధానం కాదని పుజారా పేర్కొన్నాడు. కెప్టెన్‌గా ఆటగాళ్లలో ఉత్సాహం నింపేందుకు దూకుడుగా వ్యవహరించడం అవసరమని సూచించాడు. అక్షర్ ప్రశాంత ధోరణి జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపే అవకాశం ఉందని, గత సీజన్‌లో ఢిల్లీ ప్రదర్శనే దీనికి ఉదాహరణగా నిలుస్తుందని పుజారా వ్యాఖ్యానించాడు. రాబోయే సీజన్‌లో నాయకత్వంలో మార్పులు తీసుకువస్తే జట్టుకు మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉందని విశ్లేషించాడు.

# పబ్లిక్‌లో పాన్ ఉమ్మితే భారీ జరిమానా

- లండన్‌లో భారత సంతతికి చెందిన ఇద్దరికి కోర్టు షాక్

**బలగం టీవీ, లండన్**

యునైటెడ్ కింగ్‌డమ్‌లో బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని తాజా ఘటన స్పష్టం చేసింది. లండన్‌లోని బ్రెంట్ బరోలో పబ్లిక్ స్థలంలో పాన్ ఉమ్మినందుకు భారత సంతతికి చెందిన ఇద్దరికి స్థానిక న్యాయస్థానం భారీ జరిమానా విధించింది.అక్షిత్‌కుమార్ భద్రే పటేల్ (31), హితేష్ పటేల్ (32)లకు ఒక్కొక్కరికి 1,391 పౌండ్లు (సుమారు రూ.1.7 లక్షలు) చొప్పున కోర్టు ఫైన్ విధించింది. దీంతో ఇద్దరూ కలిసి మొత్తం 2,782 పౌండ్లు (సుమారు రూ.3.4 లక్షలు) చెల్లించాల్సి వచ్చింది.

**స్పాట్ ఫైన్ చెల్లించకపోవడంతో కోర్టు చర్యలు**

2025 జూన్ 11న ఎడ్గ్‌వేర్ ప్రాంతానికి చెందిన అక్షిత్‌కుమార్ కింగ్స్‌బరీ రోడ్డులో, జూన్ 12న రూస్‌లిప్‌కు చెందిన హితేష్ పటేల్ వెంబ్లీ హిల్ రోడ్డులో పాన్ ఉమ్ముతూ అధికారులు పట్టుకున్నారు. అప్పట్లో బ్రెంట్ కౌన్సిల్ అధికారులు వారికి 100 పౌండ్ల ఫిక్స్‌డ్ పెనాల్టీ నోటీసులు జారీ చేశారు. అయితే ఆ మొత్తాన్ని చెల్లించకపోవడంతో కేసును నార్త్ వెస్ట్ లండన్ మేజిస్ట్రేట్స్ కోర్టుకు బదిలీ చేశారు. విచారణ అనంతరం కోర్టు వారి నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి జరిమానా మొత్తాన్ని భారీగా పెంచింది. అక్షిత్‌కుమార్ విచారణకు హాజరు కాకపోయినా అతని గైర్హాజరీలోనే తీర్పు వెలువడింది.

బ్రెంట్ కౌన్సిల్ తమ పరిధిలో పరిశుభ్రత విషయంలో 'జీరో టాలరెన్స్' విధానాన్ని అమలు చేస్తోంది. పాన్, గుట్కా వంటి పదార్థాలు ఉమ్మడం వల్ల రోడ్లు, భవనాలు, ప్రజా ఆస్తులు దెబ్బతింటున్నాయని అధికారులు తెలిపారు. వాటిని శుభ్రం చేయడానికి ఏటా సుమారు 30,000 పౌండ్లు ఖర్చవుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిల్ క్యాబినెట్ సభ్యురాలు క్రూపా షెత్ మాట్లాడుతూ, ప్రజా ఆస్తులను పాడుచేసే వారిని ఉపేక్షించబోమని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూకేలో బహిరంగంగా ఉమ్మివేయడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని అధికారులు స్పష్టం చేశారు.

# సీఎస్‌కేకు షాక్.. టోర్నీ మొత్తానికి దూరమైన నాథన్ ఎల్లిస్

- హ్యామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా

**ఐపీఎల్ 2026కు దూరం**

**బలగం టీవి, చెన్నై**

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ పేసర్, ఆస్ట్రేలియాకు చెందిన నాథన్ ఎల్లిస్ హ్యామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా టోర్నమెంట్ మొత్తానికి దూరమయ్యాడు. దీంతో జట్టు బౌలింగ్ విభాగం, ముఖ్యంగా డెత్ ఓవర్ల ప్రణాళికలకు దెబ్బ తగిలినట్లు భావిస్తున్నారు.

31 ఏళ్ల ఎల్లిస్‌ను సీఎస్‌కే యాజమాన్యం 2025 మెగా వేలంలో రూ.2 కోట్లకు కొనుగోలు చేసి 2026 సీజన్‌కు రిటైన్ చేసుకుంది. డెత్ ఓవర్లలో పరుగులను కట్టడి చేయడంలో అతడు స్పెషలిస్ట్‌గా గుర్తింపు పొందాడు. ఇటీవలి టీ20 ప్రపంచకప్‌లోనూ ఆస్ట్రేలియా తరపున కీలక బౌలర్‌గా రాణించాడు. శిక్షణా శిబిరంలో ప్రాక్టీస్ చేస్తుండగా ఎల్లిస్ గాయపడినట్లు తెలిసింది. టోర్నీ ప్రారంభానికి ముందే అతడు కోలుకునే అవకాశం లేదని స్పష్టమైంది. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ సీఎస్‌కే సీఈఓ కె.ఎస్. విశ్వనాథన్ మాట్లాడుతూ.. "ఎల్లిస్ దూరం కావడం మాకు పెద్ద దెబ్బ. డెత్ ఓవర్లలో అతడు కీలక పాత్ర పోషించేవాడు. ప్రస్తుతం అతని స్థానంలో ప్రత్యామ్నాయ ఆటగాడి కోసం చూస్తున్నాం" అని తెలిపారు.




ఐపీఎల్ 2026 మార్చి 28న ప్రారంభం కానుండగా, చెన్నై జట్టు తన తొలి మ్యాచ్‌ను మార్చి 30న గౌహతిలో రాజస్థాన్ రాయల్స్‌తో ఆడనుంది. గత సీజన్‌లో కేవలం నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచిన సీఎస్‌కే, ఈసారి ఐదో టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఈ నేపథ్యంలో కీలక బౌలర్ దూరం కావడం జట్టుకు కొత్త సవాళ్లను తెచ్చిపెట్టింది.

# పదవీకాలం పొడిగింపు కోరిన అగార్కర్..!

**వన్డే ప్రపంచకప్ 2027 వరకు కొనసాగించాలని అభ్యర్థన**

**బలగం టీవి, హైదరాబాద్**

టీమిండియా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ తన పదవీకాలాన్ని 2027 వన్డే ప్రపంచకప్ వరకు పొడిగించాలని బీసీసీఐను కోరినట్లు సమాచారం. ఇటీవల టీ20 ప్రపంచకప్ విజయానంతరం ఈ అభ్యర్థన రావడం గమనార్హంగా మారింది.

ఇప్పటికే టీ20 ప్రపంచకప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయాల నేపథ్యంలో అగార్కర్ కాంట్రాక్ట్‌ను బోర్డు ఒక సంవత్సరం పాటు పొడిగించిన విషయం తెలిసిందే. 2023లో చీఫ్ సెలక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అగార్కర్ జట్టులో పలు కీలక మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది. అగార్కర్ పదవీకాలంలో టీమిండియా మొత్తం నాలుగు ఐసీసీ టోర్నీల్లో పాల్గొనగా, వాటిలో మూడు టైటిళు సొంతం చేసుకోవడం విశేషం. ఈ విజయాల నేపథ్యంలోనే తన సేవలను కొనసాగించే అవకాశాన్ని ఇవ్వాలని ఆయన బోర్డును కోరినట్లు క్రీడా వర్గాలు పేర్కొంటున్నాయి.




# ఎల్పీజీ బుకింగ్స్ పేరుతో సైబర్ మోసాలు




**GAS BILL UPDATE APK ఫైల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిక**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

ఎల్పీజీ గ్యాస్ బుకింగ్స్ పేరుతో కొత్త తరహా సైబర్ మోసాలు వెలుగులోకి వచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 'GAS BILL UPDATE APKవంటి హానికర ఫైల్స్‌ను వాట్సాప్ ద్వారా పంపిస్తూ వినియోగదారులను మోసం చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని గురువారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించింది. ఇలాంటి అనుమానాస్పద ఫైల్స్ లేదా అప్లికేషన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయకూడదని అధికారులు సూచించారు. వీటి ద్వారా సైబర్ నేరగాళ్లు వినియోగదారుల వ్యక్తిగత డేటా, బ్యాంకు ఖాతా వివరాలను దొంగిలించే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. గ్యాస్ బుకింగ్స్ కోసం కేవలం అధికారిక ప్లాట్‌ఫామ్స్‌ను మాత్రమే ఉపయోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**గ్యాస్ సరఫరాకు అంతరాయం లేదు**

దేశవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలను మరింత బలపరచాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. గ్యాస్ కొరతపై వస్తున్న వదంతులను నమ్మవద్దని, ఆందోళనతో సిలిండర్లు అధికంగా బుక్ చేయవద్దని కోరింది. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి గ్యాస్ బుకింగ్ చేసుకునేలా విరామాన్ని సవరించినట్లు అధికారులు తెలిపారు. గ్యాస్‌పై ఒత్తిడి తగ్గించేందుకు కిరోసిన్, బొగ్గు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. అలాగే కొత్త పీఎన్‌జీ కనెక్షన్లను ప్రోత్సహించాలని రాష్ట్రాలకు సూచించారు. మొత్తంగా గ్యాస్ సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని భరోసా ఇస్తూనే, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం ప్రజలను కోరింది.

# కొత్తగూడెం జిల్లాలో రూ.52 లక్షల గంజాయి స్వాధీనం

- ముగ్గురు అరెస్టు.. మరో ముగ్గురు పరారీ

**బలగం టీవి, కొత్తగూడెం**

తెలంగాణ పోలీసులు భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో నిర్వహించిన తనిఖీల్లో సుమారు రూ.52 లక్షల విలువైన 105.54 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వాహనాల్లో గంజాయి తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో జూలూరుపాడు పోలీసులు, సీసీఎస్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్11 ఈఆర్ 6312, టీఎస్07 జేవై 3959 నెంబర్లతో ఉన్న రెండు కార్లను ఆపి సోదాలు నిర్వహించగా, దాచిపెట్టిన 52 గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. అరెస్టైన వారిని నల్గొండ జిల్లాకు చెందిన శివాకర్ ప్రమోద్ కుమార్ (35), బైరెడ్డి భార్గవ్ (30), రంగారెడ్డి జిల్లా వనస్థలిపురంకు చెందిన అందేకర్ శ్రీనివాస్ (40)లుగా గుర్తించారు. వీరిని విచారించగా, ఆంధ్రప్రదేశ్‌లోని కలిమెల, డొంకరాయి ప్రాంతాల నుంచి గంజాయిని కొనుగోలు చేసి భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం మీదుగా హైదరాబాద్‌కు తరలించి విక్రయించాలని యత్నించినట్లు తెలిపారు. ఈ కేసులో అభి, లక్ష్మణ్, ఫరూక్ అనే మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. పోలీసులు



రెండు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మధ్యప్రాచ్య ఉద్రిక్తతలతో స్టాక్ మార్కెట్లు కుదేలు

- ఒక్కరోజులోనే ఇన్వెస్టర్లకు

**రూ.8 లక్షల కోట్ల నష్టం**

**బలగం టీవి, ముంబై**

మధ్యప్రాచ్యంలో యుద్ధ పరిస్థితులు తీవ్రరూపం దాల్చడంతో భారత స్టాక్ మార్కెట్లు గురువారం భారీ పతనాన్ని నమోదు చేశాయి. అమెరికా--ఇరాన్--ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరగడం, ముడి చమురు ధరలు భారీగా పెరగడం వల్ల ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూపారు. దీంతో ప్రధాన సూచీలు గత రెండేళ్లలో ఎన్నడూ లేనంతగా కుప్పకూలాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి BSE Sensex 2,496.89 పాయింట్లు (3.26%) నష్టపోయి 74,207.24 వద్ద ముగిసింది. అదే సమయంలో NSE Nifty 50 775.65 పాయింట్లు (3.26%) పతనమై 23,002.15 వద్ద స్థిరపడింది. ఈ ఒక్క సెషన్‌లోనే ఇన్వెస్టర్ల సంపద సుమారు రూ.8 లక్షల కోట్లు ఆవిరైపోయింది.

చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుందనే భయాలతో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర ఏకంగా 11 శాతం పెరిగి బ్యారెల్‌కు 119.5 డాలర్లకు చేరింది. సౌదీ అరేబియాలోని కీలక ఆయిల్ రిఫైనరీలపై డ్రోన్ దాడులు జరగడం, అరామ్‌కో ప్లాంట్లలో మంటలు చెలరేగడం వంటి పరిణామాలు మార్కెట్లలో భయాందోళనలను పెంచాయి. ఈ ప్రభావంతో మార్కెట్ అస్థిరతను సూచించే ఇండియా వీఐఎక్స్ సూచీ 22 శాతానికి పైగా ఎగబాకింది. ప్రధాన సూచీలతో పాటు మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు కూడా సుమారు 3 శాతం చొప్పున నష్టపోయాయి. ముఖ్యంగా ఆటో రంగం అత్యధికంగా దెబ్బతినగా, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఐటీ రంగాల్లోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

ప్రపంచ పరిణామాలు, పెరుగుతున్న ఇంధన ధరల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జుమ్మత్ ఉల్ విదా నమాజ్ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

- హైదరాబాద్‌లో నేడు పలు రహదారులు మూసివేత..
- ప్రత్యామ్నాయ మార్గాల సూచన

**బలగం టీవి, హైదరాబాద్**

జుమ్మత్ ఉల్ విదా ప్రార్థనలు నిర్వహించనున్న నేపథ్యంలో మక్కా మసీదు, చార్మినార్ పరిసర ప్రాంతాల్లో మార్చి 20న పలు రహదారులను మూసివేయనున్నట్లు హైదరాబాద్ పోలీసులు ప్రకటించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు చార్మినార్ నుంచి మదీనా, ముర్గీచౌక్, షాలిబండ వైపు వెళ్లే ప్రధాన రహదారులపై అన్ని రకాల వాహనాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.

మదీనా జంక్షన్ వద్ద నయాపుల్ నుంచి చార్మినార్ వైపు వచ్చే వాహనాలను సిటీ కాలేజీ వైపు మళ్లిస్తారు. హిమ్మత్‌పురా వద్ద నాగులచింత, షాలిబండ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్‌ను హరిబౌలి, వోల్గా హోటల్ టీ జంక్షన్ వైపు మళ్లించనున్నారు. చౌక్ మైదాన్ కమాన్ వద్ద చౌక్ మైదాన్ నుంచి చార్మినార్‌కు వచ్చే వాహనాలను కొట్లా అలీజా లేదా మొఘల్‌పురా వైపు డైవర్ట్ చేస్తారు. మోతిగల్లీ, ఎతెబార్ చౌక్, షేర్ బతిల్ కమాన్, పాత సీపీ ఆఫీస్ జంక్షన్ వంటి ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తామని పోలీసులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం గుల్జార్ ఫంక్షన్ హాల్, ముఫీదుల్ అనాం గ్రౌండ్, చార్మినార్ బస్ టెర్మినల్, ఏయూ ఆసుపత్రి, ఖిల్వత్ గ్రౌండ్, ఉర్దూ మస్కాన్ వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.

**ఆర్టీసీ బస్సులకు మార్పులు**

చార్మినార్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను అఫ్జల్‌గంజ్ బస్ స్టాప్ వద్దే నిలిపివేస్తారు. జిల్లాలకు వెళ్లే బస్సులు చాదర్‌ఘాట్, చంచల్‌గూడ, సైదాబాద్, డీఎంఆర్ఎల్, మిధాని, బండ్లగూడ మార్గాల ద్వారా మళ్లించబడతాయి. ఇక సికింద్రాబాద్ జోన్‌లో ఎంజీ రోడ్డుపై సుభాష్ రోడ్ (మహంకాళి పోలీస్ స్టేషన్ నుంచి ఓల్డ్ రామ్‌గోపాలపేట్ జంక్షన్ వరకు) ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మూసివేయనున్నారు. ట్రాఫిక్‌ను రోచా బజార్ వద్ద నుంచి రాణిగంజ్, ప్యారడైజ్ జంక్షన్ వైపు మళ్లిస్తారు. ప్రజలు ఈ ట్రాఫిక్ మార్పులను గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.







# రామ్ చరణ్ 'పెద్ది'లో క్రేజీ ఐటమ్ సాంగ్..



ముగ్గురు స్టార్ హీరోయిన్లతో మాస్ స్టెప్పులు రామ్ చరణ్, బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' సినిమా ఇప్పుడు టాలీవుడ్‌లోనే కాదు, ఇండియన్ సినిమా సర్కిల్స్‌లో హాట్ టాపిక్. 'ఉప్పెన' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా ఈ మూవీకి సంబంధించిన ఒక్కో అప్‌డేట్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సాధారణంగా ఒక పెద్ద హీరో సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ ఉంటేనే ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోతారు. కానీ, 'పెద్ది' విషయంలో వస్తున్న తాజా వార్త వింటే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. ఈ సినిమాలో రాబోయే ప్రత్యేక గీతం కోసం ఏకంగా ముగ్గురు స్టార్ హీరోయిన్లను రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. పూజా హెగ్డే,మృనాల్ ఠాకూర్, అయేషా ఖాన్ ముగ్గురు హీరోయిన్లతో స్పెషల్ సాంగ్ ప్లాన్ చేశారట మూవీ మేకర్స్. తన గ్లామర్ ,డ్యాన్స్‌తో ఇప్పటికే టాలీవుడ్‌ను ఏలేసింది బుట్టబొమ్మ. మృనాల్ ఠాకూర్ క్లాసిక్ లుక్స్‌తో మెప్పించే ఈ భామ, ఇలాంటి మాస్ నెంబర్‌లో కనిపిస్తే ఆ క్రేజే వేరు.సోషల్ మీడియా సెన్సేషన్ ,బిగ్ బాస్ ఫేమ్ అయేషా ఖాన్ గురించి కొత్తగా చెప్పాల్సిన లేదు. మొదట ఈ పాటలో మిల్కీ బ్యూటీ తమన్నా నటిస్తుందని ప్రచారం జరిగినప్పటికీ, ఇప్పుడు ఈ ముగ్గురు భామల పేర్లు వైరల్ అవుతున్నాయి. ఒకే ఫ్రేమ్‌లో రామ్ చరణ్‌తో కలిసి ఈ ముగ్గురు స్టెప్పులేస్తే.. అది ఖచ్చితంగా ఇండియాలోనే బిగ్గెస్ట్ ఐటెం సాంగ్ అవుతుందనడంలో సందేహం లేదు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండటం మరో విశేషం. సాధారణంగా రెహమాన్ పాటలు క్లాస్ మెలోడీలుగా ఉంటాయి. కానీ, బుచ్చిబాబు తన సినిమాల్లో సంగీతానికి ఇచ్చే ప్రాధాన్యత మనకు తెలిసిందే. ఇప్పటికే ఈ స్పెషల్ సాంగ్ కోసం రెహమాన్ ఒక అదిరిపోయే ట్యూన్‌ను సిద్ధం చేశారట. మాస్ బీట్‌కు రెహమాన్ మార్క్ టెక్నికల్ వాల్యూస్ తోడైతే, థియేటర్లు దద్దరిల్లడం ఖాయం. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన షూటింగ్ షెడ్యూల్స్‌ను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. మొదట మార్చి 27న విడుదల చేయాలని భావించినప్పటికీ, అవుట్‌పుట్ విషయంలో రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30 కి వాయిదా వేశారు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సంస్థ అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా తగ్గకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. రామ్ చరణ్ క్రేజ్, బుచ్చిబాబు మేకింగ్, రెహమాన్ మ్యూజిక్.. ఇవన్నీ ఒకెత్తయితే, ఈ ముగ్గురు భామల స్పెషల్ సాంగ్ మరో ఎత్తు. ఏప్రిల్ 30న 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సునామీ సృష్టిస్తుందో వేచి చూడాలి.

# ఐటెం సాంగ్ బ్యాన్ చేసిన కేంద్రం, పాన్ ఇండియా మూవీకి బిగ్ షాక్



వెండితెరపై గ్లామర్ చూపించడం వేరు, అసభ్యతకు అద్దం పట్టడం వేరు. కన్నడ యాక్షన్ స్టార్ ధ్రువ సర్జా నటించిన పాన్ ఇండియా మూవీ 'కేడీ: ది డెవిల్' ఇప్పుడు సరిగ్గా ఇదే గీతను దాటి భారీ వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' అనే ఐటెం సాంగ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా అగ్గి రాజేసింది. కేవలం సోషల్ మీడియా ట్రోలింగ్‌తో ఆగకుండా, ఈ వ్యవహారం ఏకంగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వరకు వెళ్లడం, ప్రభుత్వం కఠిన చర్యలకు ఆదేశించడం చిత్ర పరిశ్రమలో కలకలం రేపుతోంది. ఈ పాటలో వాడిన సాహిత్యం, నోరా ఫతేహి చేసిన నృత్య భంగిమలు అత్యంత అసభ్యకరంగా ఉన్నాయంటూ ఆలిండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ కేంద్రానికి ఫిర్యాదు చేసింది. దీనిపై స్పందించిన కేంద్రం, తక్షణమే అన్ని డిజిటల్ వేదికల నుంచి (శీబుబఎవ, ×అర్ఘుస్త్రత్తీఘఎ) ఈ పాటను తొలగించాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ)ను ఆదేశించింది. భవిష్యత్తులో ఇలాంటి అసభ్యకర కంటెంట్ పునరావృతం కాకుండా కఠిన పర్యవేక్షణ ఉండాలని హెచ్చరించింది. దీంతో ప్రస్తుతం యూట్యూబ్ నుంచి ఈ పాట మాయమైనప్పటికీ, ఇప్పటికే వైరల్ అయిన క్లిప్పులు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. ఈ వివాదంలో ఊహించని ట్విస్ట్ ఏంటంటే.. ఈ పాట రాసినట్లుగా భావిస్తున్న రచయిత రకీబ్ ఆలం బాంబు పేల్చారు. "ఈ సాహిత్యం నేను రాయలేదు. దర్శకుడు ప్రేమ్ కన్నడలో రాసిన దాన్ని అనువదించి ఇవ్వమని అడిగితే కేవలం రఫ్ వెర్షన్ ఇచ్చాను. కానీ వాళ్ళు దాన్ని చాలా అసభ్యంగా మార్చేశారు. నేను ముందే హెచ్చరించినా వినలేదు" అంటూ ఆయన చేతులెత్తేశారు. మరోవైపు ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్ వంటి వారు సైతం ఈ పాట వినకుండా ఉంటే బాగుండేదని అసహనం వ్యక్తం చేయడంతో చిత్ర బృందం డిఫెన్స్‌లో పడింది. రంగంలోకి నటి రక్షిత .. వివాదం ముదురుతున్న వేళ, దర్శకుడు ప్రేమ్ భార్య, నటి రక్షిత రంగంలోకి దిగారు. నెటిజన్ల దాడిని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. గతంలో 'చోళీ కే పీచే', 'డ్రీమమ్ వేకపమ్' వంటి పాటలు వచ్చినప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు? అని ఆమె ప్రశ్నించారు. "పాట నచ్చకపోతే ప్రశ్నించండి, కానీ వ్యక్తిగతంగా దూషించే హక్కు ఎవరికీ లేదు. ఒక పాట తప్పుగా ఉన్నంత మాత్రాన ఆయనను మంచి దర్శకుడు కాదు అని అనలేం" అంటూ తన భర్తను సమర్థించుకున్నారు. 'కేడీ' తమకు బిడ్డ లాంటిదని, త్వరలోనే కొత్త సాహిత్యంతో పాటను విడుదల చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. ఏప్రిల్ 30న విడుదల కావాల్సిన ఈ సినిమాకు ఈ వివాదం ఎంతవరకు ప్లస్ అవుతుందో వేచి చూడాలి.

# ఓటీటీలో దడ పుట్టించే హారర్ థ్రిల్లర్..



హారర్ మూవీస్ అనగానే మనకు మలయాళం, తమిళ్ సినిమాలే గుర్తుకువస్తాయి. మలయాళం సినిమాల్లో ఎక్కువ శాతం హారర్, క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ మూవీస్ ఉంటాయి. అటు తమిళంలోనూ థ్రిల్లర్ మూవీస్ చాలానే వచ్చాయి. అయితే రీసెంట్ గా థియేటర్లలోకి వచ్చిన ఓ హారర్ థ్రిల్లర్ మూవీ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించింది. ఈ క్రమంలో త్వరలోనే ఈ మూవీ ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధం అవుతోంది. తమిళంలో సైకలాజికల్ మిస్టరీ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన మూవీ ఫోర్త్ ఫ్లోర్.. ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అవుతోంది. ఈ మూవీ ఫిబ్రవరి 27న థియేటర్లలోకి వచ్చిన విషయం తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీకి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఉగాది కానుకగా ఈ మూవీ మార్చి 20 న స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీకి సుందరపాండి దర్శకత్వం వహించారు. రాజా నిర్మించారు. ఈ మూవీలో ఆరి అర్జునన్, దీప్సిక, పవిత్ర, అలాగే తలైవాసల్ విజయ్, సుబ్రమణియన్ శివ, ఆదిత్య కథిర్,బేబీ శ్రీవర్షిణి తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. మార్చి 20 నుంచి సన్ నెక్స్ట్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది ఈ మూవీ. ఈ మేరకు తాజాగా అధికారిక ప్రకటన చేశారు. ఈ మూవీకి ధరణ్ కుమార్ సంగీతం అందించారు. ఇక ఫోర్త్ ఫ్లోర్ కథ విషయానికి వస్తే.. ఓ రోజు ధీరన్ కు అనూ ఫోన్ చేస్తుంది. తనను కలుసుకోవడానికి రావాలని చెబుతుంది. అప్పటికే ఆమెతో ప్రేమలో ఉన్న ధీరన్ చెన్నైకు వెళ్తాడు. అనూ చెప్పిన సమయానికి కలవకపోవడంతో.. అక్కడే ఓ అపార్ట్ మెంటులోని ఫోర్త్ ఫ్లోర్ లో దిగుతాడు.. అయితే అప్పటినుంచి అతడికి విచిత్రమైన అనుభవాలు ఎదురవుతూ ఉంటాయి. దానికి గల కారణాలు ఏంటి..? అన్నదే మూవీ స్టోరీ లైన్..

## ఉగాది కానుకగా 'ఉస్తాద్ భగత్ సింగ్'..

### పవన్ రెమ్యూనరేషన్‌పై నిర్మాత క్లారిటీ






పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'గబ్బర్ సింగ్' ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన నేపథ్యంలో, ఈ సినిమాపై అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే 'ఓజి' సినిమాతో భారీ విజయం అందుకున్న పవన్ కళ్యాణ్, ఇప్పుడు 'ఉస్తాద్ భగత్ సింగ్'తో మరోసారి బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఉగాది పండుగను పురస్కరించుకుని మార్చి 19, 2026న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది.మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. పవన్ కళ్యాణ్ సరసన యంగ్ సెన్సేషన్ శ్రీలీల, టాలెంటెడ్ నటి రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా ప్రత్యేకతను సంతరించుకుంది. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ పాటలకు స్వరాలు సమకూర్చగా, సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ నేపథ్య సంగీతాన్ని అందించడం విశేషం. విజువల్స్ పరంగా సినిమా రిచ్‌గా ఉండేలా చిత్ర బృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. సినిమా విడుదలకు ముందే సోషల్ మీడియాలో 'ఉస్తాద్ భగత్ సింగ్' మేనియా కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌లలో పవన్ కళ్యాణ్ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగులు, ఆయన మ్యానరిజమ్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి.

# 'పెద్ది' సెట్స్‌లో తిలక్ వర్మ సందడి..




### మూవీ విశేషాలని వివరించిన రామ్ చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'పెద్ది' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ క్రికెట్ ఆడే రెజ్లర్ పాత్రలో కనిపించనున్నారు. రీసెంట్‌గా ఈ సినిమా సెట్స్‌లో టీమిండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సందడి చేయడం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో షూటింగ్ జరుగుతుండగా తిలక్ వర్మ అక్కడికి వెళ్లి రామ్ చరణ్‌ను కలిశారు. చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి కొంతసేపు సరదాగా గడిపిన తిలక్‌కు 'పెద్ది' టీమ్ ఘన స్వాగతం పలికింది.దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలను చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. టీ20 వరల్డ్ కప్ గెలుపులో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. వరల్డ్ కప్ విజయానంతరం స్వరాష్ట్రానికి వచ్చిన తిలక్‌ను రామ్ చరణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా 'పెద్ది' సినిమాలో ఉపయోగిస్తున్న క్రికెట్ బ్యాట్‌ను తిలక్ వర్మకు చూపిస్తూ మూవీ విశేషాలను చెర్రీ వివరించారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా సెట్స్‌కు రియల్ క్రికెటర్ రావడంతో చిత్ర యూనిట్‌లో మరింత ఉత్సాహం నెలకొంది.ఇక 'పెద్ది' సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట్ సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా రత్నవేలు సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 30న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

# శర్వానంద్ జోడీగా?



ఒకప్పుడు తెలుగులో ఓ వెలుగువెలిగిన కన్నడ భామ పూజాహెగ్డే గత ఐదేళ్లుగా రేసులో పూర్తిగా వెనకబడింది. టాలీవుడ్‌లో పూర్వ వైభవం కోసం ఎదురుచూస్తున్న ఈ సొగసరికి ప్రస్తుతం పరిస్థితులు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. తెలుగులో దుల్కర్ సల్మాన్‌తో కలిసి ఆమె ఓ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా వుండగా ఈ భామ తెలుగులో మరో బంపరాఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది.శర్వానంద్ కథానాయకుడిగా సీనియర్ దర్శకుడు శ్రీను వైట్ల ఓ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. 'జార్జ్‌క్రిష్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇందులో పూజాహెగ్డే కథానాయికగా నటించనుందని సమాచారం. కథానుగుణంగా ఇద్దరు నాయికలకు చోటుందని, ఇప్పటికే రుక్మిణి వసంత్ పేరును ఖరారు చేయగా, మరో కథానాయికగా పూజాహెగ్డే వైపు చిత్రబృందం మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. త్వరలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లనుంది.